# సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను **ది.03-11-2015 మంగళవారం ఉదయం గం.10.30 ని.లకు** విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము,<br>విజయవాడ, తేది: 26-10-2015.

కమీషనరు తరపున,<br>విజయవాడ నగరపాలక సంస్థ.

## ఎ జెం డా

1/245- ది.05-08-2015న జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములను ధృవపర్చుట గురించి.

2/246- విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లు మరియు కో-ఆప్షన్ మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు.

3/247- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు గారికి క్యాంపు ఆఫీసుగా సి.వి.ఆర్.జి.యం.సి. హైస్కూలు దక్షిణ ఉత్తర మధ్య భాగములో గల భవనాన్ని నిర్ణయిస్తూ దాని అభివృద్ధి కొరకు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, యస్.యస్.ఎ, ఆంధ్రప్రదేశ్ రూ.60,00,000/- కేటాయించియున్నారు.

సదరు స్టేట్ ప్రాజెక్టు డైరెక్టర్, యస్.యస్.ఎ, ఆంధ్రప్రదేశ్ లేఖ నెం.63/RCM(SSA)WS kri/ క్యాంపు ఆఫీసు / 2014-2015, ది.28.06.2015 ద్వారా దక్షిణ ఉత్తర మధ్య భాగములో ఉన్న అసంపూర్ణ భవనమును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు గారికి క్యాంపు ఆఫీసు కొరకు స్వాధీనము చేయవలసినదిగా కోరియున్నారు.

సదరు సి.వి.ఆర్. జి.యం.సి. హైస్కూలు దక్షిణ ఉత్తర మధ్య భాగములో గల భవనములో క్రింది భాగములో 5 గదులు మరియు మొదటి అంతస్తు నందు ఒక పెద్ద హాలు, 2గదులు కలవు. క్రింది భాగములో ఉన్న 5 గదులలో 3 గదుల యందు పాఠశాల నిర్వహించబడుచున్నది.

కావున, క్రింది భాగములో ఉన్న మిగిలిన 2 గదులు మరియు మొదటి అంతస్తును ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మానవ వనరుల అభివృద్ధి శాఖామాత్యులు గారికి క్యాంపు ఆఫీసుగా స్వాధీనము చేయు విషయమై నిర్ణయం తీసుకొనుటకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.N3-141623/15)

4/248- విజయవాడ నగరపాలక సంస్థ రికార్డు రూమ్ (స్టేషనరీ) ద్వారా అత్యవసర పరిస్థితులలో పరిపాలనా సౌలభ్యము దృష్ట్యా కమీషనరు గారి కార్యాలయము, మేయరు గారి కార్యాలయము, వివిధ విభాగముల అధికారులకు అఫియల్ మీటింగ్స్, వీడియో కాన్ఫరెన్స్‌లు, వివిధ రకాల శిక్షణా తరగతుల నిర్వహణ జరుపు సమయములో స్టేషనరీ, ప్రింటింగ్ ప్రీప్రింటింగ్ వివిధ రకాల కేట్రిజెస్, కంప్యూటర్ స్టేషనరీ, మునిసిపల్ ఫారమ్స్ మొదలగునవి వెనువెంటనే ఏర్పాటు చేయవలసియున్నది. కావున దీని నిమిత్తము రికార్డు రూమ్ (స్టేషనరీ) రికార్డు కీపర్ (D2) నకు

ఇంప్రెస్టు ఖర్చు నిమిత్తము రూ.10,000/-లు ఇంప్రెస్టును ఎగ్జిక్యూటివ్ అధారిటీ వారిచే మంజూరు చేయుట జరిగినది.

కావున, పై తెలిపిన అత్యావసర పరిస్థితులలో పై తెలిపిన మెటీరియల్స్ రికార్డు రూమ్ (స్టేషనరీ) రికార్డు కీపర్ (D2)కు ఇంప్రెస్టు ఖర్చు నిమిత్తము రూ.10,000/- మంజూరు చేయు విషయములో కౌన్సిలు వారి ఆమోదము కొరకు ఉంచడమైనది.

(Rc.D2-160930/2010)

5/249- 1. విజయవాడ నగరపాలక సంస్థ, సర్కిల్ - 1 రెవిన్యూ విభాగము నందు పనిచేసిన శ్రీ బి.పి. జయచంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టరు గారు వార్డు నెం.3ఎ లోని ప్లాటు నెం.119, 176 మరియు వార్డు నెం.4లోని డోరు నెం.78-8-6 గా గల స్థలమునకు 2011 నుండి వి.యల్.టి.గా నమోదు చేసి పన్ను విధించక పోవుట వలన నగరపాలక సంస్థకు ఆర్థికముగా నష్టము జరిగినదని, సంబంధిత అసిస్టెంటు కమీషనరు -1 గారు తమ రిపోర్టు నందు తెలిపినారు.

2. దానిపై సంబంధిత రెవిన్యూ ఇన్స్పెక్టరు అయిన శ్రీ బి.పి. జయచంద్ర గారికి వి.యల్.టి. పన్ను విధించుటలో నిర్లక్ష్యము వహించినందులకుగాను ఎ.పి.సి.సి.ఎ. రూల్సు 1991 ప్రకారము చార్జి మెమోను ది.30-11-2013న ఇవ్వటమైనది.

3. శ్రీ బి.పి. జయచంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టరు ఇచ్చిన సంజాయిషీపై అసిస్టెంటు సిటీప్లానరు- 1 గారిని ఎంక్వైయిరీ ఆఫీసరుగా నియమించి విచారణ జరుపగా సదరు అభియోగములు నిజమని నిర్ధారించియున్నారు.

4. ఎంక్వైయిరీ ఆఫీసరు గారి రిపోర్టు ప్రకారము శ్రీ బి.పి. జయచంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టరు గారికి ఒక వార్షిక ఇంక్రిమెంటును శాశ్వత ప్రాతిపదికపై నిలుపుదల చేయుచూ ది.17-01-2015న ఉత్తర్వులు జారీ చేయడమైనది.

5. విజయవాడ నగరములో ఖాళీస్థలములకు పన్ను విధించి, వసూలు చేయటమన్నది రెవిన్యూ ఇన్స్పెక్టరు గారి ప్రధమ కర్తవ్యము. శ్రీ బి.పి. జయచంద్ర, రెవిన్యూ ఇన్స్పెక్టరుగా పనిచేసిన కాలములో సదరు ఖాళీ స్థలములకు సకాలములో పన్ను విధించకపోవుట బాధ్యతారాహిత్యముగా కనిపించుచున్నది. విధి నిర్వహణలో నిర్లక్ష్యముగా వ్యవహరించి, నగరపాలక సంస్థకు ఆర్థికముగా నష్టము కలిగించినందున, అతనికి విధించిన శిక్ష సరియైనదనియూ,

6. శ్రీ బి.పి.జయచంద్ర, జూనియర్ అసిస్టెంటు గారు తన అర్జీలో సదరు ఖాళీ స్థలమునకు ది.01-04-2013 నుండి వి.యల్.టి. పన్ను విధించిడమైనదనియూ, తాను డిసెంబరు 2015లో పదవీ విరమణ చేయుచున్నందున సదరు శిక్ష వలన తనకు శాశ్వత నష్టము కలుగుతుందని కావున తనకు విధించిన శిక్షను (ఒక వార్షిక ఇంక్రిమెంటును శాశ్వత ప్రాతిపదికపై) మానవతా దృక్పధముతో రద్దుచేయవలసినదిగా కోరినారు.

7. కనుక ఎ.పి.సి.సి.ఎ. రూల్సు 1991 ప్రకారము ఆఫీసు వారు విధించిన శిక్షను (ఒక వార్షిక ఇంక్రిమెంటును శాశ్వత ప్రాతిపదికపై) నిలుపుదల కొరకు దాఖలు చేసిన అప్పీలును మరియు శ్రీ బి.పి. జయచంద్ర, జూనియర్ అసిస్టెంటు గారికి విధించిన శిక్షను రద్దు పరచు విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.

(Rc.C24-121377/2015).

6/250- కార్పోరేషన్ చట్టములోని 98వ సెక్షను ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ ది.24-09-2014న తీర్మానము నెం.300 నందు ఈ క్రింది 11 ప్రత్యేక కమిటీలను (సభ్యులతో సహా) ఏర్పాటు చేసియున్నారు.

1) ఆర్థిక, ఆడిట్ ప్రత్యేక కమిటి
2) సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటి
3) మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటి
4) విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటి
5) పారిశుద్ధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటి

6) క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటి
7) మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి
8) రోడ్లు, డ్రైయిన్లు, వంతెనలు, ఫ్లై ఓవర్లు, భవనాల ప్రత్యేక కమిటి
9) లైటింగ్, పార్కుల ప్రత్యేక కమిటి
10) మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి
11) ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటి

చట్టములో నిర్దేశించిన 98వ సెక్షనులోని సబ్-సెక్షను (4) ప్రకారము పై ప్రత్యేక కమిటీలు, అందు గల సభ్యుల నుండి ది.30-10-2014న ఒకరిని ఛైర్మన్‌గాను మరియొకరిని డిప్యూటీ ఛైర్మన్ గాను ఎన్నుకొనబడి, అప్పటి నుండి ప్రత్యేక కమిటీలు నిర్వహించబడుచున్నవి. ప్రత్యేక కమిటీల యొక్క కాల పరిమితి ఒక సంవత్సర కాలము మాత్రమే, కావున సదరు బైలా నెం.4 ప్రకారము 11 ప్రత్యేక కమిటీల కాల పరిమితి ది.29-10-2015తో ముగియుచున్నది. కావున పైన తెల్పిన ప్రత్యేక కమిటీలు పున:రుద్దరించు విషయముపై తగు నిర్ణయము తీసుకొనవలసినదిగా కోరుచున్న ఆఫీసు సూచన కౌన్సిల్ వారి ముందుంచటమైనది.
(ఆర్.సి.యం.1-151714 / 2014)

**<u>స్థాయీ సంఘ సభ్యులైన శ్రీ జి.వి.నరసింహారావు, శ్రీమతి గుర్రం కనకదుర్గ, శ్రీ ఆత్కూరి రవికుమార్ మరియు శ్రీ నెలిబండ్ల బాలస్వామి గార్లచే ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన (సెక్షన్-88కె ననుసరించి ప్రవేశపెట్టబడిన ప్రతిపాదన):-</u>**

7/251- కృష్ణా డిస్ట్రిక్ట్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ వారు దండమూడి రాజగోపాలరావు మున్సిపల్ కార్పోరేషన్ ఇండోర్ స్టేడియం లోపలి భాగంలో గల సౌత్ బ్లాక్ మొదటి అంతస్తు నందు సౌత్ వెస్ట్ కార్నర్ గదిని అప్పటి కమీషనర్లు అయిన శ్రీ రవిబాబు మరియు హరికిరణ్ గార్ల మౌఖిక అనుమతితో జాతీయ స్థాయి టోర్నమెంట్ల నిర్వహణకై దాదాపు రూ.1.5 లక్షల సొంత నిధులతో కార్యాలయమును ఏర్పాటు చేసుకోవటమైనది.

జిల్లాలో బ్యాడ్మింటన్ క్రీడ విస్తరణకై మరిన్ని టోర్నమెంట్లు, కోచింగ్ క్యాంపులు నిర్వహణ కోసం పూర్తి స్థాయి కార్యాలయమును జిల్లా బ్యాడ్మింటన్ సంఘము ఏర్పాటు చేసుకోగోరుచున్నది. దీనికోసమై తన సొంత నిధులతో ఏర్పాటు చేసుకున్నటువంటి కార్యాలయ గదిని పూర్తి స్థాయిలో పర్మినెంట్‌గా అసోసియేషన్‌కు కేటాయించవలెనని ప్రతిపాదించుచున్నాము. కార్యాలయ నిర్వహణకు అగు విద్యుత్ బిల్లు మరియు ఇతర మెయింటనెన్స్ ఛార్జీలను కూడా ప్రతి నెల కార్పోరేషన్ వారికి చెల్లించుటకు అసోసియేషన్ సిద్ధముగా వున్నది.
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.103, తేది: 07-05-2015 నందు వాయిదా వేయడమైనది) &
(కౌన్సిల్ వారి తీర్మానము నెం.130, తేది: 05-08-2015 నందు వాయిదా వేయడమైనది)

**<u>శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

8/252- విజయవాడ నగరంలోని (నోటి ఫైడ్) గుర్తించబడిన లే అవుట్లు స్థలములు ఆక్రమణలకు గురికాకుండా తగు జాగ్రత్తలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**<u>శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:</u>**

9/253- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో అభ్యంతరం లేని ప్రభుత్వ స్థలాల్లో పేదలు నివాసాలుగా 100 గజాలలోపు నిర్మించుకున్న ఇళ్ల స్థలాలను ఉచితంగా క్రమబద్దీకరించాలని, రాష్ట్ర ప్రభుత్వంచే జారీ చేయబడిన జి.ఓ. 296 ను విజయవాడ నగరంలో వర్తింపచేయుటకు తగు చర్యలు త్వరితగతిన చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ గోగుల వెంకట రమణారావు, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:**

10/254- విజయవాడ నగరంలో కార్పోరేషన్ స్కూల్స్ మరియు ప్రైవేటు స్కూల్స్ నందు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టడం చాలా సంతోషం. కానీ తెలుగు మీడియం ప్రాధాన్యత తగ్గుతుంది. కనుక తెలుగు భాషకు ప్రాధాన్యత ఇవ్వాలని అటు ప్రైవేటు స్కూల్స్ మరియు కార్పోరేషన్ (VMC) స్కూల్స్ వ్రాత పూర్వకముగా తెలియజేస్తూ కలెక్టరు గారిని మరియు మన కమీషనరు గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

11/255- విజయవాడ వన్‌టౌన్‌లోని షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పిటల్ నగరంలోని 8 డివిజన్లలోని షుమారు 50,000 ల మంది నిరుపేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు అందించుచూ చాలా ఉపయోగపడుచున్నది. షేక్ రాజా సాహెబ్ పి.ఎమ్.సి. హాస్పిటల్‌ను మినీ జనరల్ హాస్పిటల్‌గా అభివృద్ధి పరచుటకు కౌన్సిల్ నందు పలు తీర్మానాలు ఆమోదించబడుట వలన ఎ.పి. వైద్య విధాన పరిషత్ వారు హాస్పిటల్ అభివృద్ధికి పలు విధాలుగా కృషి చేయుటకు ప్రయత్నించుచున్నారు. ఈ హాస్పిటల్‌లోని మొదటి అంతస్తులోని కుటుంబ నియంత్రణ వైద్య సేవలు అందించు విభాగము వద్ద "నిర్భయ కేంద్రం" ను ఏర్పాటు చేయుటకు ప్రయత్నాలు చేయడం వలన హాస్పిటల్ నందు వైద్యసేవలు చేయుటకు తీవ్ర ఆటంకాలు ఏర్పడు అవకాశం ఉన్నది.

విజయవాడ హనుమాన్‌పేటలోని పాత గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ నందు పలు గదులు ఖాళీగా ఉన్నవి. మరియు నగరం మధ్య కూడలి ప్రాంతంగా కూడా ప్రజలకు దగ్గరలో ఉంటుంది. కావున, షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ హాస్పిటల్ నందు "నిర్భయ కేంద్రం" ఏర్పాటు చేయు చర్యలు విరమించి నగరంలోని పాత గవర్నమెంటు జనరల్ హాస్పిటల్ నందు ఏర్పాటుకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి ఎరుబోతు శ్రావణి, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

12/256- విజయవాడ నగరం నందు కండ్రిక, రాజీవ్‌నగర్, సుందరయ్యనగర్, LBS నగర్, శాంతినగర్, అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం, ఊర్మిళాసుబ్బారావునగర్ ప్రాంతములకు ఆనాటి ప్రభుత్వం 2003 సం.లో షుమారుగా 26,000 కుటుంబాలకు అతి తక్కువ ధరకు రిజిస్ట్రేషన్ సౌకర్యం చేయటం జరిగినది. రిజిస్ట్రేషన్ చేసుకున్న వ్యక్తులు ఇతరులకు సెకండు రిజిస్ట్రేషన్ చేయుటకు అవకాశం లేనందున యిప్పుడు మరల ఆ ప్రాంత ప్రజలు అందరికీ సెకండు రిజిస్ట్రేషన్ చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

13/257- విజయవాడ నగరం డా. బి.ఆర్. అంబేద్కర్ ఇన్నర్ రింగ్ రోడ్డు పైపుల రోడ్డు నుండి పాల ఫ్యాక్టరీ ఫ్లై-ఓవరు వరకు లైటింగ్ లేక ఆ ప్రాంతం నుండి రాకపోకలు సాగించాలి అంటే ఆటో కార్మికులు, ముఠా కార్మికులు వన్‌టౌన్ మరియు యితర ప్రాంతములకు వెళ్లు ప్రజలు చాలా యిబ్బందులు పడుచున్నారు. కావున ఇన్నర్ రింగ్ రోడ్డుకు వెంటనే లైటింగ్ ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:**

14/258- విజయవాడ నగరంలో నిర్వహించేటటువంటి ఇంజనీరింగ్ పనులు (రోడ్లు, డ్రయిన్లు, UGD వాటర్ ఎక్స్‌టెన్షన్) ప్రకటన ద్వారా ఆయా రోడ్లలోని ప్రజలకు పనిచేసే విధానాన్ని ఏ ఏ మెటీరియల్స్ ఎంత శాతం వాడుతున్నారు, తదితర విషయాలను తెలియజేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

15/259- విజయవాడ నగరంలో స్వయం సహాయక సంఘ మహిళలకు వారి పనులు వారే చేసుకునే విధంగా తగు సూచనలు, సలహాలు, నగరపాలక సంస్థ సిబ్బంది మాత్రమే ఇచ్చే విధంగాను, పని ఎక్కువ ఉన్నచోట (సంఘాలు ఎక్కువ ఉన్నచోట) కొత్త సిబ్బందిని నియమించే విధంగాను, మధ్యవర్తుల సేవలను తొలగించే విధంగాను తగు చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించడమైనది.

16/260- విజయవాడ నగరంలోని పారిశుద్ధ్య కార్మికులకు కావలసినటువంటి పారిశుధ్ధ్య సామాగ్రితోపాటు అన్ని డివిజన్‌లలోని చెత్త వేయుటకు అవసరమైన డంపర్ బిన్నులతోపాటు డంపర్‌ప్లేసర్లు కూడా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

17/261- విజయవాడ నగరపాలక సంస్థ ఖాళీ స్థలములో ఏర్పాటు చేసేటటువంటి APDCL వారి సబ్ స్టేషన్ల నిర్మాణాలకు బహిరంగ మార్కెట్ విలువ ప్రకారం సొమ్ము వసూలు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

18/262- విజయవాడ నగరానికి కొత్తగా ఫించన్లు మంజూరు అయిన సందర్భములో నియోజకవర్గాల కోటా పద్ధతి కాకుండా 103 ద్వారా దాఖలు చేసుకున్నటువంటి తేదీలను మాత్రమే పరిగణనలోనికి తీసుకొనే విధంగా ఫించన్లు మంజూరు చేయు విధానాన్ని అవలంబించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

19/263- తేది: 19-9-2014న విజయవాడ నగరపాలక సంస్థ యు.సి.డి. - సామాజిక భద్రతా పింఛన్లు - పింఛను పొందుతున్న అర్హులు / అనర్హులు గుర్తించుట - అనర్హులకు పింఛను రద్దుపరచుట - నగర స్థాయి కమిటీ మరియు వార్డు స్థాయి కమిటీలు తేది: 24-2-2015 మరియు 16-2-2015న యిచ్చిన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అనుసరించి అనర్హులకు పింఛన్లు రద్దుపరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

20/264- విజయవాడ నగరంలోని మురికివాడలలో నివసిస్తున్నటువంటి ప్రజలు డెంగ్యూ మరియు మలేరియా టైఫాయిడ్ జ్వరాలతో బాధపడుచున్నందున నివారణకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించడమైనది.

21/265- విజయవాడ నగరాన్ని కేంద్ర బిందువుగా చేసుకొని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలన కొనసాగిస్తున్నందున విజయవాడ నగరపాలక సంస్థ సిబ్బందికి అధిక పని వత్తిడితోపాటు నగరపాలక సంస్థకు అధిక వ్యయం అవుతున్నందున అవసరమయినటువంటి విభాగాలలో అదనపు సిబ్బందిని నియమించుట మరియు ఖర్చు అవుతున్నటువంటి అధిక వ్యయాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించే విధంగా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ చందన సురేష్, 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

22/266- విజయవాడ నగరములో అన్ని డివిజన్‌లలో ప్రజలచే ఎన్నికైన స్థానిక కార్పోరేటర్ ఉన్నప్పటికీ మరియు M.L.A ఉన్నప్పటికీ వ్యతిరేకముగా జన్మభూమి అభివృద్ధి కమిటీలు అనే పేరుతో కొందరు వ్యక్తులను నియమించుచున్నారు. ఈ వ్యక్తులు నగరపాలక సంస్థలో స్థానిక M.L.A. గారు, కార్పోరేటరు చేపట్టిన అన్ని పనులలోను వివిధ రకాల పింఛన్లు లబ్దిదారుల గుర్తింపు వంటి విషయాలలో జోక్యం చేసుకుంటున్నారు. దీనివలన స్థానిక ప్రజలచే నియమించబడినటువంటి M.L.A మరియు కార్పోరేటర్లకు మధ్య తీవ్ర వైషమ్యాలకు కేంద్రబిందువుగా మారుచున్నారు. కావున నగరపాలక సంస్థ పాలన వ్యవస్థలో వివాదాలను

తొలగించుటకు, జన్మభూమి కమిటీల పేరుతో ఏర్పాటు చేయుచున్న సమాంతర పాలన విధానాలను వెంటనే రద్దు పరచాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి కోసూరు శైలజ, 20వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

23/267- సీతారాంపురం సిగ్నల్ నుండి కొత్త వంతెన వరకు ఉన్నటువంటి బైపాస్ రోడ్డు డ్రైన్‌లు పూడుకున్నందున పున:నిర్మాణం చేయవలెనని ప్రతిపాదించడమైనది.

24/268- కొల్లిపర వారి వీధి (కనకదుర్గ సినిమా హాలు రోడ్డు) లో గత 30 సం.ముల నుండి వాటర్ లైన్ లేదు. కావున మెయిన్ వాటర్ లైను నిర్మించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

25/269- విజయవాడ నగరపాలక సంస్థ 37వ డివిజన్‌లో ఉన్న షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ మెటర్నిటీ హాస్పటల్ వన్‌టౌన్ ప్రాంతంలోని 35, 36, 37, 38, 32, 34 డివిజన్ల పేద, మధ్యతరగతి ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నది. ఈ హాస్పటల్‌ను రాష్ట్ర వైద్య విధాన పరిషత్తు ఆధ్వర్యంలో మినీ జనరల్ హాస్పటల్‌గా అభివృద్ధిపరచుటకు తగు అనుమతులు పొంది అభివృద్ధిపరచుటకు తగు చర్యలు గైకొనబడుచున్నవి. ఈ హాస్పటల్‌లో ప్రసూతి సేవలు 24 గంటలు కొనసాగించుటకు మరొక డాక్టరుని 2వ షిఫ్టులో నియమించవలెను. ప్రసూతి సమయంలో ఆపరేషన్ నిర్వహించాల్సివస్తే మత్తుమందు యిచ్చుటకు స్పెషలిస్టుని నియమించవలెను. హాస్పటల్ మొత్తం అన్ని విభాగాలలో వైద్య సేవలకి ఉన్న ఒక్క జనరేటర్ సౌకర్యం సరిపోవుటలేదు. కావున మరొక జనరేటర్ ఆపరేషన్ థియేటర్ వద్ద ఏర్పాటు చేయవలెను. ప్రసూతి సమయంలో స్టాపు నర్సులు, క్లీనింగ్ సిబ్బంది సరిపోవుటలేదు. కావున వెంటనే స్టాపు నర్సులను, క్లీనింగ్ సిబ్బందిని నియమించవలెను. ఇక్కడ పనిచేస్తున్న డెంటల్ డాక్టరుని వేరే హాస్పటల్‌కి బదిలీ చేసినారు. అతని స్థానంలో మరియొక డెంటల్ డాక్టరుని నియమించలేదు. కావున డెంటల్ డాక్టరుని నియమించవలెను.

కావున షేక్ రాజా సాహెబ్ నగరపాలక సంస్థ మెటర్నిటీ హాస్పటల్ నందు పై తెల్పిన విధంగా డాక్టర్లు, స్టాపు నర్సులు, క్లీనింగ్ సిబ్బందిని నియమించడంతోపాటు మరొక జనరేటర్‌ని నూతనంగా ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

26/270- జన్మభూమి కమిటీలలో అధికార పార్టీ కార్యకర్తల involvementను వ్యతిరేకిస్తూ complete గా జన్మభూమి కమిటీని రద్దుపరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

27/271- పేద ప్రజల జీవనానికి అవసరమైన పప్పు ధాన్యాల ధరలు ఇటీవల కాలంలో విపరీతంగా పెరగడం వలన, తీవ్ర ఆర్థిక యిబ్బందులతో పేద ప్రజలు పోషకాహారం తీసుకొనుటకు దూరమవుచున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పప్పు ధాన్యాల ఎగుమతులను నిషేదిస్తూ దిగుమతులపై విధించిన సుంకాలు రద్దు చేయాలి. నిత్యావసర పప్పుధాన్యాలను మార్కెట్‌లో అక్రమ వ్యాపారులు, అక్రమముగా గోదాములలో పరిమితికి మించి ఉన్న నిల్వలను నియంత్రించడంలో ప్రత్యేక తనిఖీ కేంద్రీకరణ జరుపవలసి యున్నది. నిత్యావసర పప్పు ధాన్యాలను ప్రజావసరాలకు సరిపడినట్లు సేకరణ పెంచి మార్కెట్‌లో ధరల నియంత్రణను సమర్ధవంతముగా అమలు జరుపుటకు తగుచర్యలు చేపట్టాలి. ప్రస్తుతం రాష్ట్రప్రభుత్వం పేద, మధ్యతరగతి ప్రజల నిత్యావసరమైన పప్పుధాన్యాలు, వంట నూనెల ధరలు

తగ్గించడానికి అవసరమైన పూర్తి చర్యలు వెంటనే చేపట్టాలని ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

28/272- విజయవాడ నగరం రాజధాని ప్రాంతంగా ఉండి రాష్ట్ర పరిపాలనా యంత్రాంగం విజయవాడ నగరంలో కేంద్రీకరించబడినందున నగరంలో ట్రాఫిక్ సమస్యలు ఎక్కువగా ఏర్పడుచున్నవి. కావున నగరంలో 40 అడుగుల పైబడి వెడల్పు ఉన్న అన్ని రోడ్లకు ఇరు వైపులా "ఫుట్‌పాత్" ల నిర్మాణం వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ బుల్లా విజయ కుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

29/273- 50వ డివిజన్ కేదారేశ్వరిపేట ఖుద్దూస్ నగర్‌లో వున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు రక్త పరీక్ష లేబరేటరీ లేకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర యిబ్బందులు పడుచున్నారు.

కావున, ఖుద్దూస్ నగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రము నందు రక్త పరీక్ష లేబరేటరీ ఏర్పాటు చేయుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

## ది.01-10-2015న జరిగిన ట్రాఫిక్ & స్పోర్ట్స్ ప్రత్యేక కమిటీ సమావేశము నందు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించబడిన అంశములు

ఈ క్రింది ప్రతిపాదనను ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటీ నందు ప్రవేశపెట్టగా, తీర్మానము నెం.19, ది.23-02-2015న "శ్రీ నేతాజీ సుభాష్‌చంద్రబోస్ గారి పేరుతోనే వీధి పేరు వుంచవలసినదిగా తీర్మానించుచూ" ట్రాఫిక్, స్పోర్ట్సు ప్రత్యేక కమిటీకి రిఫర్ చేయగా, ట్రాఫిక్ స్పోర్ట్సు ప్రత్యేక కమిటీ వారి తీర్మానము నెం.33, తేది: 28-07-2015 నందు వాయిదా వేయడమైనది మరియు తీర్మానము నెం.52, తేది: 1-10-2015 నందు "నేతాజీ సుభాష్‌చంద్రబోస్ చౌక్‌గా నామకరణం చేయుటకు సిఫార్సు చేయుటకు కౌన్సిల్ వారి ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది":-

30/274- 26వ డివిజన్‌లోని అండమాని బ్రహ్మయ్య వీధి మరియు పటికబెల్లం వారి వీధులు కలిసే కూడలి వద్ద 1997లో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ విగ్రహ ప్రతిష్ఠ జరిగినది. అప్పటి నుండి నేతాజీ సుభాష్‌చంద్రబోస్ వీధిగా వాడుకలోనికి వచ్చినది. ఆ పేరును తొలగించి టంటం శ్రీనివాస రావు అనే పేరు పెట్టడానికి ప్రయత్నించుచున్నారు. ఆ విధంగా కాకుండా నేతాజీ సుభాష్‌చంద్రబోస్ పేరునే ఉంచవలసినదిగా కోరుట గురించి.

(దరఖాస్తుదారులు: స్థానికుల తరపున: అన్నే వీరరాఘువులు, విగ్రహ సృష్టికర్త: అన్నే భద్రయ్యా గారి కుమారుడు).

**శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

31/275- స్థానిక 18వ డివిజన్ నందు బాడవపేటలో గల డోర్ నెం.37-4-41 నుండి 40-7-22 వరకు కుడి ప్రక్క మరియు 37-4-21 నుండి 40-7-23B వరకు గల వీధికి "నొంగా మేషక్ సామ్యేలు వీధి" గా పేరు పెట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (యిందుతోపాటు సదరు నివాసస్థుల అర్జీని మరియు శ్రీ జల్లి విల్సన్, ఎక్స్-యం.యల్.సి., వారి లేఖను జతపర్చడమైనది).

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.57, ది.1-10-2015 నందు ప్రతిపాదనను ఆమోదించుచూ, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా తీర్మానించడమైనది).

**శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

32/276- మధు గార్డెన్స్ నుండి నిర్మలా అపార్టుమెంటు మరియు కరెంటు బావి జమ్మి చెట్టు రోడ్డు వరకు "యు" షేప్‌లో వున్న రోడ్డుకు "కీ.శే. గుమ్మడి వెంకట్రామయ్య గారి వీధి" గా నామకరణము చేయుటకు ప్రతిపాదించటమైనది. దీనితోపాటు స్థానికుల యొక్క అంగీకారము తెలుపుతూ వ్రాసిన లేఖను జతపర్చటమైనది.

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.58, ది.1-10-2015 నందు ప్రతిపాదనను ఆమోదించుచూ, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా తీరానించడమైనది).

**శ్రీ జాస్తి సాంబశివరావు, 8వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-**

33/277- 8వ డివిజన్ అశోక్ నగర్ నందు గల 3వ లైను డోర్ నెం.60-16-11, 60-18-1, 60-18-8, 60-18-9, 60-18-7, 60-18-4, 60-18-5, 60-18/5A, 60-18-2 డోర్ నెంబర్లు గల వీధికి ఇప్పటి వరకు ఎటువంటి పేరులేదు. ఆ వీధికి అశోక్ నగర్ ప్రాంతమందు మొట్టమొదటిసారిగా 1958వ సం.ము నుండి షుమారు 55 సం.ముల వరకు అక్కడే నివసించి ఆ ప్రాంత అభివృద్ధికి ఎంతో తోడ్పడినారు. మరియు గ్రేడ్-2 హిందీ పండిట్‌గా మన నగరపాలక సంస్థ యందు పలు విద్యా సంస్థలలో పనిచేసియున్నారు. మరియు టీచర్స్ యూనియన్ కార్యకలాపముల యందు పాల్గొని 3 దశాబ్దములపాటు సేవలు అందించియున్నారు. మరియు రిటైరు అయిన తదుపరి సిద్ధార్థ వాకర్స్ క్లబ్ ప్రారంభించి నడక యొక్క ప్రాముఖ్యతను గుర్తించి, నడక పత్రికను స్థాపించి, అనేక మంది ప్రశంసలు చూరగొనటం జరిగినది. కావున వారి పేరు మీద అశోక్ నగర్ 3వ లైనుకు "శ్రీ ముసునూరు నారాయణ రావు వీధి" గా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఆ వీధి అభివృద్ధి నిమిత్తం వారి కుమార్తెలు రూ.50,000/-ల విరాళమును నగరపాలక సంస్థ కమీషనర్ గారికి బ్యాంకర్స్ చెక్ నెం.300175, తేది: 10-09-2015 ద్వారా చెల్లించినారు. "శ్రీ ముసునూరు నారాయణ రావు" గారి పేరు పెట్టుటకు తగు తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను (ఇందుతోపాటు బ్యాంకర్స్ చెక్ జిరాక్స్ కాపీని మరియు నివాసస్థుల లేఖను జతపర్చడమైనది).

(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.59, ది.1-10-2015 నందు ప్రతిపాదనను ఆమోదించుచూ, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా తీరానించడమైనది).

34/278- 8వ డివిజన్ నందు గల సిద్ధార్థ నగర్, 7వ లైను, డోర్ నెం.60-9-9/2, 60-9-10/7, 60-9-10/5, 60-9-9/3, 60-9-10/8, 60-27-3/9, 60-27-3/4, 60-9-10/2, 60-22-4/3C డోర్ నెంబర్లు గల వీధికి ఇప్పటి వరకు ఎటువంటి పేరు లేదు. కావున, సదరు వీధికి "డాక్టర్ చెన్నుపాటి శ్యాంప్రసాద్ వీధి"గా నామకరణము చేయవలసినదిగా ఆ వీధి యందు నివసించు వారు కోరియున్నారు. డాక్టర్ శ్యాంప్రసాద్ గారు చిన్న వయస్సు నందే ప్రముఖ డాక్టర్‌గా, సైంటిఫిక్ రీసెర్చర్‌గా, న్యూక్లియర్ మెడిసిన్ నందు నూతన మందులు కనుగొనటంలో మరియు అనేకమైన ప్రాణాంతకమైన వ్యాధుల గురించి ప్రపంచానికి తెలియజేయటంలో ప్రముఖ పాత్ర వహించినారు. కానీ దురదృష్టవశాత్తు 32 సం.ముల వయస్సు నందు క్యాన్సర్ వ్యాధి వారిని కబళించినది. వారి యొక్క సేవలకు గుర్తుగా సిద్ధార్థ నగర్ 7వ లైనుకు "డాక్టర్ శ్యాంప్రసాద్ వీధి" గా పేరు పెట్టవలసినదిగా కోరుచున్నాను. ఆ వీధి అభివృద్ధి నిమిత్తం వారి నాన్న గారు రూ.50,000/-ల విరాళమును బ్యాంకర్స్ చెక్ ద్వారా చెక్ నెం.464085, తేది: 11-9-2015న కమీషనర్ గారికి చెల్లించినారు. "డాక్టర్ చెన్నుపాటి శ్యాంప్రసాద్ వీధి"గా నామకరణము చేయుటకు అవసరమైన తీర్మానము చేయవలసినదిగా కోరుచున్నాను (ఇందుతోపాటు బ్యాంకర్స్ చెక్

జిరాక్స్ కాపీని మరియు నివాసస్థుల లేఖను జతపర్చడమైనది).
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.60, ది.1-10-2015 నందు ప్రతిపాదనను ఆమోదించుచూ, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా తీరానించడమైనది).

**శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి, కో-ఆప్షన్ మెంబర్ గారి ప్రతిపాదన:-**

35/279- 11వ డివిజన్ ఎలక్ట్రిసిటీ కాలనీలోని రోడ్ నెం.9లో గల డోర్ నెం.74-10-1/5 నుండి 74-13/1-12/5-5 గల డోర్ నెంబర్లు గల వీధికి కాలనీ ప్రముఖులు గద్దె రాజా రావు గారి పేరున "గద్దె రాజారావు వీధి" అని నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదన చేయుచున్నాను.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.61, ది.1-10-2015 నందు ప్రతిపాదనను ఆమోదించుచూ, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా తీరానించడమైనది).

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-**

36/280- 14వ డివిజన్‌లోని ఈ క్రింద ఉదహరించిన రోడ్లకు చివరన వున్న ప్రాంతంలోని గృహవాసుల అభిప్రాయం మేరకు సదరు ప్రాంతానికి చెన్నుపాటి గాంధీ కాలనీగా నామకరణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది:
1. యర్రపోతు వారి రోడ్, 2. ఆళ్ళ చల్లారావు రోడ్, 3. వి.యం. రంగా రోడ్,
4. అయ్యప్ప స్వామి రోడ్, 5. ఎన్. రఘు రోడ్
పైన పేర్కొన్న రోడ్డులకు చివరన వున్న రోడ్డులకు పేర్లు ఏమీ లేనటువంటి ప్రదేశమునకు చెన్నుపాటి గాంధీ కాలనీగా నామకరణం చేయవలసినదిగా కోరుచున్నాను.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.62, ది.1-10-2015 నందు ప్రతిపాదనను ఆమోదించుచూ, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా తీరానించడమైనది).

**శ్రీ ఎమ్‌డి. నజీర్ హుస్సేన్, 10వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

37/281- 10వ డివిజన్‌లోని పండరీపురం 8వ రోడ్డు నందు నివసించి స్వర్గస్తులైన శ్రీ పాలడుగు నాగేశ్వరరావు గారు ఈ ప్రాంత అభివృద్ధి కొరకు చాలా సేవలు చేసియున్నారు. వారి జ్ఞాపకార్థం పండరీపురం 8వ రోడ్డునకు కీ.శే. పాలడుగు నాగేశ్వరరావు రోడ్డుగా నామకరణం చేయుటకు ప్రతిపాదించడమైనది.
(క్రీడలు మరియు ట్రాఫిక్ ప్రత్యేక కమిటీ తీర్మానము నెం.63, ది.1-10-2015 నందు ప్రతిపాదనను ఆమోదించుచూ, కౌన్సిల్ వారి ఆమోదము కొరకు ఉంచవలసినదిగా తీరానించడమైనది).

కమీషనరు తరపున,
టు: విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు, కో-ఆప్షన్ సభ్యులకు మరియు ఎక్స్-అఫిషియో మెంబర్లకు,
నకలు:- మేయరు గారికి,
,, డిప్యూటీ మేయరు గారికి,
,, అందరు సూపరింటెండెంటులకు,
,, అందరు శాఖాధిపతులకు,
,, ఎగ్జామినర్ ఆఫ్ అక్కౌంట్స్ గారికి,
,, అదనపు కమీషనర్ (జనరల్) గారికి,
,, కమీషనర్ గారి టేబుల్‌నకు,
,, నోటీసు బోర్డునకు.

**Council Supplementary Agenda – U/s.88(J) – Nov.2015**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మునిసిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు**

oOo

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

38/282- రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పని చేస్తున్న కాంట్రాక్టు, డ్వాక్వా, CMEY, ఒప్పంద కార్మికులు నిర్వహించిన సమ్మె జరిగిన సందర్భంగా సమ్మె విరమణ ఒప్పందం ననుసరించి A.P. రాష్ట్ర ప్రభుత్వం ది.13-10-2015న G.O.Ms. No.224 మరియు 225 ల ప్రకారం వేతనాలు సవరిస్తూ ఉత్తర్వులు జారీ చేయబడినవి. ఈ ఉత్తర్వుల ప్రకారం విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు, డ్వాక్వా, CMEY, ఒప్పంద కార్మికులకు సవరించిన వేతనాలు వెంటనే అమలు జరుపుటకు తగు చర్యలు చేపట్టాలని కమీషనరు గారిని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

39/283- విజయవాడ నగరపాలక సంస్థలో వివిధ విభాగాలలో పనిచేస్తున్న డ్వాక్వా, CMEY కాంట్రాక్ట్ ఒప్పంద కార్మికుల వేతనాలు సవరించాలని 2015 జూలై నెలలో ఆందోళన నిర్వహించగా రాష్ట్రప్రభుత్వం అదే నెల 25వ తేదీన ముగ్గురు మంత్రులతో కూడిన త్రిసభ్య కమిటీ, కార్మిక సంఘాల నాయకులతో సమ్మె విరమణ ఒప్పందం జరిగింది. ఈ ఒప్పందం ప్రకారం రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన G.O.Ms.No.224, 225 ల ప్రకారం నగరపాలక సంస్థ కార్మికులకు వేతనాలు సవరించి వెంటనే అమలు జరపాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి ఎమ్.డి. కరీమున్నీసా, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

40/284- స్థానిక సత్యనారాయణపురంలోని బాబూరావు మేడ సెంటర్ నందు మాజీ ప్రధాని శ్రీ పి.వి.నరసింహారావు గారి విగ్రహాన్ని నెలకొల్పాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అవుతు శ్రీశైలజ, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

41/285- 59వ డివిజన్ నందు కండ్రిక కాలనీలో గతంలో గవర్నమెంటువారు HUDCO స్కీమ్ ద్వారా ఇళ్ళు కేటాయించి రిజిస్ట్రేషన్ చేయించినారు. వాటిలో కొన్ని వంశపారంపర్యముగా సంతానానికి కేటాయించటానికి పేర్లు మార్పుకు అనుమతి మంజూరు చేయించవలసినదిగాను అదే విధంగా రిజిస్ట్రేషన్ సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి షేక్ బీజాన్‌బీ, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

42/286 - 36వ డివిజను పించిపేట కొప్పుల వారి వీధిలో గతంలో వాడుకలో ఉండి, ప్రస్తుతం నిరుపయోగంగా మారి, శిథిలమైన పబ్లిక్ టాయిలెట్ల శిథిలాలను తొలగించి వాటి స్థానంలో కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయాలని ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి దాసరి మల్లేశ్వరి, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

43/287- 4వ డివిజన్‌లో కార్మికనగర్, అంబేద్కర్ వీధి, బెత్లెహెంనగర్ మరికొన్ని ప్రాంతాలలో కరంటు స్తంభాలు వేయాలి. కరంటు స్తంభాలు లేక లైట్లు లేక ప్రజలు తీవ్ర యిబ్బంది పడుతున్నారు. షుమారుగా 20 కరంటు స్తంభాలు అవసరముంటుంది. కొన్నిచోట్ల కరంటు స్తంభాలు ఉన్నాయి. కానీ వాటికి లైట్లు అమర్చలేదు. కొత్త స్తంభాలు వేసి లైట్లు లేనిచోట్ల కొత్త లైట్లు వేసి ప్రజలకు యిబ్బంది కలుగకుండా చూడవలసినదిగా ప్రతిపాదించడమైనది.

44/288 - 4వ డివిజన్ పరిధిలోని యారం వారి వీధిలో క్వారీ ఉన్నది. షుమారుగా కొండ ప్రాంతములో నివసించేవారు 200 కుటుంబాలు ఉన్నాయి. వీరు వాడిన వేస్టు వాటర్ అంతా ఈ క్వారీలోకి వచ్చుచున్నది. దానిని మోటర్ ద్వారా కాలువలోకి వదులుతున్నారు. దీనివలన దుర్వాసన వస్తుంది. చిన్న పిల్లలు వ్యాధులకు గురి అవుతున్నారు. అంతేకాకుండా ఈ క్వారి ఆక్రమణలకు గురి అవుతున్నది. ఈ క్వారీ చుట్టూ ఫెన్సింగ్ వేసి దీనికి శాశ్వత పరిష్కారం చూపగలరని మరియు క్వారీ చుట్టూ బావి ఏర్పాటు చేసి శాశ్వత పరిష్కారం చూపవలసినదిగా ప్రతిపాదించడమైనది.

45/289- జన్మభూమి కమిటీల పేరుతో ప్రతి డివిజన్‌లోను వారి పార్టీకి సంబంధించిన ప్రెసిడెంట్, సెక్రటరీలను ఏర్పాటు చేసినారు. ఈ యొక్క కమిటీలు వారి పార్టీకి చేయూతనిచ్చేవిగా ఏర్పాటు చేసినారు. కాబట్టి జన్మభూమి కమిటీలను రద్దు పరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

46/290- 4వ డివిజన్ పరిధిలోని గుణదల సెంటర్ క్రాంతి బార్ దగ్గర కల్వర్టు పెద్దది చేయవలెను. నిత్యం కాలువలు పొంగుతుంటాయి. వర్షం వచ్చినప్పుడు మురికినీరు రోడ్ల మీదకు వస్తుంది. అంతేకాకుడా గంగిరెద్దుల దిబ్బ నుండి వేస్ట్ వాటర్ మరియు వాటర్ ట్యాంక్ నీరు కాలువలోకి వస్తుంది. దీనితోపాటు చెత్త, గడ్డి, గుడ్డలు అన్నీ కాలువలోకి కొట్టుకొని వస్తుంటాయి. దీనికారణంగా కాలువలోకి నీరు రోడ్ల పైకి వస్తుంది. దీనివలన ప్రజలు తీవ్ర యిబ్బందికి గురి అవుతున్నారు. సైడుకాలువ ఎత్తు పెంచి ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం కొరకు ప్రతిపాదించడమైనది.

47/291- 4వ డివిజన్ పరిధిలోని యారం వారి వీధి, అంబేద్కర్ వీధి, కార్మికనగర్ మరియు కొన్ని ప్రాంతాల వారు చనిపోయినపుడు మాచవరం డౌన్‌లోని స్మశానవాటికలో దహనం చేస్తారు, అక్కడ చెట్లు విపరీతంగా పెరిగి నడవటానికి కూడా దారి లేదు. విపరీతంగా పిచ్చి మొక్కలు, చెట్లు బాగా పెరిగిపోయినాయి. ఈ స్మశానవాటికకు గేటు కూడా ఊడిపోయినది. దీనవలన అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయి. కావున ఈ చెట్లు నరికించి, గేటు ఏర్పాటుచేసి స్మశానవాటిక బోర్డు ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది. ఈ స్మశానాలలో వాటర్ సౌకర్యం కూడా కల్పించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

48/292- ప్రభుత్వ జనరల్ హాస్పటల్స్ అర్బన్ హెల్త్ సెంటర్లలో ఉన్న వైద్య పరీక్షా లేబొరేటరీలు నిర్వహణ ప్రైవేట్ సంస్థలకి టెండర్ల ద్వారా కేటాయిస్తూ ప్రభుత్వ ఉత్తర్వుల నెం.633, తేది: 14-10-2015న విడుదల చేయబడినది. ఈ ఉత్తర్వుల ప్రకారం హాస్పటల్స్, అర్బన్ హెల్త్ సెంటర్లలో లేబొరేటరీలు వినియోగించుకొనుటకు ప్రజలు యూజర్ ఛార్జీలు చెల్లించాలి. ఇది పేద, మధ్య తరగతి ప్రజానీకమునకు ఉపయోగపడు హాస్పటల్స్‌లో కూడా వైద్య సేవలు పొందుటకు ఆర్థికభారం అవుతుంది. ప్రభుత్వం ప్రజలకు కల్పించాల్సిన తిండి, గూడు, విద్య, వైద్యం కూడా వ్యాపారపరమవుతుంది. ఇది రాజ్యాంగం ద్వారా పేద ప్రజలకి కల్పించిన హక్కులను హరించడమే అవుతుంది. వైద్యరంగం నుండి ప్రభుత్వం ప్రజలకు వైద్య సేవలకి దూరం చేస్తున్నట్లు ఈ ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నవి:

కావున ప్రభుత్వ ఉత్తర్వుల నెం.633, తేది: 14-10-2015 ను వెంటనే ఉపసంహరించాలనీ, వైద్య సేవల వినియోగానికి యూజర్ ఛార్జీలు చెల్లింపు విధానాన్ని విరమించాలనీ రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

49/293- విజయవాడ నగరపాలక సంస్థ ఉద్యోగ కార్మికుల వేతనాలు 010 పద్దు ట్రెజరీ ద్వారా వేతనాలు చెల్లించుటకు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు వర్తింపబడుచున్న హెల్త్ కార్డు పథకం వంటి పలు సేవలన్నియు నగరపాలక సంస్థ ఉద్యోగులకు వర్తించునట్లు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగిన ప్రభుత్వ ఉత్తర్వులు (G.O.) విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గుర్రం కనకదుర్గ, 30వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

50/294- 30వ డివిజన్‌లో గల సాయిరామ్ థియేటర్ సెంటర్, కలరా హాస్పటల్ సెంటర్ నందు కార్పొరేటర్ గారి స్వంత ఖర్చులతో బస్సు షెల్టర్ నిర్మాణం చేసుకొనుటకు అనుమతి యివ్వవలసినదిగా ప్రతిపాదించడమైనది.

51/295- కె.ఎల్. రావు పార్కు రోడ్డులో నిరుపయోగంగా ఉన్న షుమారు చ.గ. 5000 లలో ఉన్న దోభీఖానా నుండి ప్రజలకు అవసరమగు కళ్యాణ మంటపం నిర్మాణం కొరకు చ.గ. 500 లు స్థలం కేటాయింపు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

52/296- సిండికేట్ బ్యాంక్ కాలనీ నందు గల కోస్ట్ స్కూల్ ఎదురు రోడ్డులో రోడ్లకి ఇరువైపులా సైడు డ్రైనుల నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

53/297- ***రిటైనింగ్ వాల్ నిర్మాణం కొరకు ప్రతిపాదన:***

A) డోర్ నెం.4-36-25C, 4-36-25B S.A.S కాలేజి వెనుక భాగం విశ్వ బ్రాహ్మణ వీధి, భీమనవారిపేట.

B) డోర్ నెం.4-11-18/1, పెద్ద మస్తాన్ వీధి రిటైనింగ్ వాల్ పూర్తిగా పాడైనందున పూర్తి మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

54/298- ***అప్రోచ్ రోడ్ల నిర్మాణం కొరకు ప్రతిపాదన:***

A) అంబటి సముద్రాల వారి వీధి, B) వీరమ్మ వీధి, C) సెవంత్‌డే స్కూలు రోడ్డు
D) ఏసురత్నం వీధి, E) డాక్టర్ షరీఫ్ వీధి, F) సత్తార్ వీధి G) మసీదు వీధి
H) పెద మస్తాన్ వీధి I) బండి బాబూరావు వీధి.

55/299- ***సైడు డ్రైన్‌ల నిర్మాణం కొరకు ప్రతిపాదన:***

A) గురుస్వామి వీధిలో (అడ్డ రోడ్డు పై భాగం కొండ వైపు) B) పెద మస్తాన్ వీధి పై భాగం
C) మసీదు వీధి D) జోసఫ్ వీధి E) కరుణామయ దేవాలయం పై భాగం F) వాటర్ ట్యాంక్ రోడ్డు.

**శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

56/300- తేది: 19-9-2014న విజయవాడ నగరపాలక సంస్థ - యు.సి.డి - సామాజిక భద్రతా పింఛన్లు - పింఛను పొందుతున్న అర్హులు / అనర్హులను గుర్తించుట - అనర్హులకు పింఛను రద్దుపరచుట - నగరస్థాయి కమిటీ మరియు వార్డు స్థాయి కమిటీలు తేది: 24-2-2015 మరియు 16-2-2015 ఆంధ్రప్రదేశ్ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులను అనుసరించి నగరపాలక సంస్థలోని నగరస్థాయి, వార్డు స్థాయి కమిటీలను రద్దుపరచవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి సుకాశి సరిత, 34వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

57/301- 34వ డివిజన్‌లో షుమారుగా 18,000 మంది ప్రజలు నివసిస్తున్నారు. వీరందరికీ ఆరోగ్యానికి సంబంధించి అర్బన్ హెల్త్ సెంటర్ డివిజన్‌లో పై భాగమున, డివిజన్‌కు చివరి భాగాన వున్నది. ఆంజనేయ వాగు నుండి షుమారుగా 20 సందులు దాటుకొని డివిజన్ చివరిలో వున్న అర్బన్ హెల్త్ సెంటర్‌కు రావాలంటే గర్భిణీ స్త్రీలు చాలా యిబ్బందులుపడుచున్నారు. డివిజన్ మొత్తం కొండ ప్రాంతము అయినందువలన కనీసం ఆటోలో వెళ్ళు మార్గము కూడా లేనందున, వ్యాధిగ్రస్తులు వారు నివసిస్తున్న కొండ ప్రాంతము నుండి మెట్లు దిగి మరలా హెల్త్ సెంటర్ వున్న కొండ పై భాగమునకు మెట్లు ఎక్కి వెళ్ళలేకపోవుచున్నారు, హెల్త్ సెంటర్‌ను షుమారుగా 75% మంది డివిజన్ ప్రజలు ఉపయోగించుకోలేకపోవుచున్నారు. కనుక డివిజన్ మధ్య భాగములో క్రింది ప్రాంతములో హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

58/302- 34వ డివిజన్‌లోని కె.టి. రోడ్డుకు అనుసంధానముగా వున్న పితాని అప్పల స్వామి వీధి షుమారుగా 60 అడుగుల వెడల్పుగా అతి పెద్ద రోడ్డుగా వున్నది. ఈ రోడ్డు ఎక్కువగా ఆక్రమణలకు గురిఅవుతూ అపరిశుభ్రముగా వున్నది. ఈ రోడ్డు మధ్య భాగమున డివైడర్ ఏర్పాటు చేసి ఆ డివైడర్‌లో గ్రీనరీని (గ్రాస్) ఏర్పాటుచేసి మధ్యలో విద్యుత్ దీపాలు ఏర్పాటు చేసిన యెడల డివిజన్ స్మార్టు వార్డులో భాగంగా ఈ రోడ్డు చూపరులకు ఆకర్షణగా వుండటమే కాక, ఆక్రమణలకు గురికాకుండా వుంటుంది.

59/303- 34వ డివిజన్‌లో ఆంజనేయవాగు వడ్డెర కళ్యాణ మండపం ఎదురు వీధి పై భాగమున షుమారుగా 300 చ.గ.లు కల్గిన ప్రభుత్వ భూమి ఇళ్ళ మధ్యలో వున్నది. ఈ ఖాళీ స్థలములో గడ్డి మొలచి పాములు యిత్యాది విష పురుగులు చేరుతున్నవి, కనుక వీటి వలన ప్రజలు భాధపడుచున్నారు. ఆ ప్రాంత ప్రజలు అందరూ కూడా రోజువారీ కూలీలుగా వున్నారు. కనుక ఈ ఖాళీ స్థలములో అక్కడ వున్న పేద ప్రజల అవసరార్థం అంగన్‌వాడీ కేంద్రాన్ని ఏర్పాటు చేసిన యెడల వారి పిల్లలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

60/304- 49వ డివిజన్ పాత రాజరాజేశ్వరీ పేటలో బీరువాల కంపెనీ తిన్నగా సుబ్బరాజు నగర్ చెఋవులో 6 స్థంభాలు వేశారు. కానీ కండక్టర్ వేయలేదు. స్ట్రీట్ లైట్స్ లేక ప్రజలు చీకటిలో చాలా బాధపడుచున్నారు. చిన్నపాటి వర్షం వస్తే మోకాళ్ళ లోతు నీళ్లు వుండి పాములు కూడా వస్తున్నాయి. వెంటనే 3rd wire వేసి వాళ్లకి స్ట్రీట్ లైట్స్ వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ కాకు మల్లిఖార్జున యాదవ్, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

61/305- తుమ్మలపల్లి కళాక్షేత్రాన్ని అధునాతనంగా తయారు చేయుటకు జరుగుచున్న పనులను అనుభవజ్ఞులైన స్టేజి, లైటింగ్ & విజువల్ ఎఫెక్ట్స్ తెలిసిన కళారంగంలోని ప్రముఖుల సలహా సంప్రదింపులతో పనులు జరుపవచ్చును. ఏ సీట్లో కూర్చొని చూసినా, అందరికీ కనబడేటట్లు స్పష్టంగా వినబడేటట్లు నిర్మాణము జరుగుటకు ప్రముఖ రంగస్థల, సినిమా నటులు శ్రీ జయప్రకాష్ రెడ్డి గారిలాంటి వారు ఉచిత సలహాలు యివ్వడానికి సిద్ధంగావున్నామని తెలియజేసినారు. అటువంటి రంగస్థల ప్రముఖులతో కమిటీ నియమించి గతములో జరిగిన పొరపాట్లు తిరిగి జరగకుండా రాష్ట్రములోనే అధునాతనమైన అన్ని హంగులూ కలిగిన ఆడిటోరియంను తయారు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

62/306- విజయవాడ నగరములోని గవర్నమెంటు మరియు ప్రైవేటు హాస్పిటల్స్‌లో చేరిన రోగులు డిశ్చార్జిఅయి వెళ్ళేటపుడు గేటుల వద్ద కొబ్బరి కాయలు కొట్టి వెళ్ళుట వలన, ఆయా రోడ్లపై గల కొబ్బరి పెంకులు గుచ్చుకొని అనేక మంది షుగర్ పేషెంట్స్ గాయపడి ఫలితంగా కాళ్ళు తీసివేయవలసిన పరిస్థితులు ఏర్పడుచున్నవి. కావున, కార్పోరేషన్ శానిటేషన్ సిబ్బంది ప్రత్యేక శ్రద్ధచూపి హాస్పిటల్ సిబ్బందితో గాని మన వర్కర్స్‌తో గాని తక్షణమే వాటిని తీసివేయు విధంగా చర్యలు తీసుకొనవలెనని ప్రతిపాదించుచున్నాను.

**శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల, 48వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

63/307- రాజీవ్ గాంధీ పార్కు అభివృద్ధిచేసే విషయంగా గత కౌన్సిల్‌లో తీర్మానం చేయడం జరిగినది. కానీ యిప్పటి వరకు ఒక్క పని కూడా ప్రారంభం అయినట్లు తెలియలేదు. కనుక త్వరితగతిన అభివృద్ధిచేసే దిశగా చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ పల్లెం రవి కుమార్, 22వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

64/308- 22వ డివిజన్ పరిధిలో శిశు భవన్ ఎదురు రోడ్డులో పోల్స్ అండ్ లైట్స్ (Street Lighting) చాలా తక్కువగా వున్నవి. అందువలన ప్రజలు ముఖ్యంగా ఆడవారు చాలా యిబ్బంది పడుచున్నారు. అసాంఘిక చర్యలు జరుగుచున్నవి. కనుక extra lighting provide చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, 37వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

65/309- విజయవాడ నగరంలో డెంగ్యూ, స్వైన్ ఫ్లూ వంటి ప్రాణాంతక వ్యాధులతోపాటు, వర్షా కాలం వచ్చే సీజనల్ విష జ్వరాలు నగర ప్రజల్ని తీవ్ర భయాందోళనలకు గురిచేస్తున్నవి.

నగరంలో వ్యాపిస్తున్న విష జ్వరాలు డెంగ్యూ, స్వైన్ ఫ్లూ వంటి వ్యాధుల నివారణకు అవసరమైన వైద్య సేవలు యుద్ధ ప్రాతిపదికన నిర్వహించుటకు నగరంలో యింటింటికీ వైద్య బృందం సర్వేచేసి వ్యాధిగ్రస్తుల్ని గుర్తించి వైద్య సేవలు అందించుటకు తగు చర్యలు చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

66/310- రాష్ట్ర ప్రభుత్వం ఇళ్ళ పట్టాలు మంజూరు కొరకు జారీ చేసిన జి.ఓ.296 లో వున్న అంశాలు నగరంలో వున్న వేలాది మంది ఇంటి యజమానులు అసంపూర్తిగా వున్నారు. కావున, ఈ క్రింది పేర్కొన్న విధంగా జి.ఓ.296లో తగు సవరణ చేసి నగర ప్రజలకు న్యాయం చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

1. నగరంలో వేలాది మంది పట్టాలకు నామమాత్రపు ధరకు రిజిస్ట్రేషన్ చెయ్యాలి.
2. కాల్వగట్టులపై నివాసం వున్న వార్కి పట్టాలు ఇవ్వాలి.
3. 150 చ.గ.లు వరకు ఉచితంగా రిజిస్ట్రేషన్ పట్టాలు మంజూరు చెయ్యాలి.
4. రిజిస్ట్రేషన్‌తో కూడిన పట్టాలు మంజూరు చెయ్యాలి.
5. వివిధ ప్రభుత్వ స్థలాలలో వున్న వార్కి కూడా పట్టాలు మంజూరు చెయ్యాలి.
6. నివాసం ఏర్పాటు తేది: 1-1-2014 కాకుండా, 1-5-2015 లోగా నివాసాలు ఏర్పాటు చేసుకున్న వారికి కూడా వర్తింప చెయ్యాలి.

అందువలన పై పేర్కొన్న అంశాలు జి.ఓ. నెం.296లో పొందుపర్చి నగర ప్రజలకు న్యాయం చేయగలరని కోరుతూ ప్రతిపాదించడమైనది.

**శ్రీ నందెపు జగదీష్, 57వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

67/311- ఎల్.బి.యస్. నగర్‌లో కొన్ని ఇళ్ళలో గల స్తంభాలను తొలగించాలి. మరియు చాలాచోట్ల వైర్లు క్రిందకు వ్రేలాడుచున్నవి వాటిని తీసివేయవలసినగా ప్రతిపాదించుచున్నాను.

68/312- ప్రశాంతినగర్‌లో కొన్ని చోట్ల రోడ్లు, డ్రైనేజీలు మరియు వాటర్ పైపు లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

69/313- ప్రశాంతినగర్‌లో ఖాళీ స్థలాలలో చెట్లు గడ్డి మొలచి, పాములు, కొండ చిలువలు వచ్చి ప్రశాంతి నగర్‌లో గల ప్రజలను భయ భ్రాంతులకు గురిచేస్తున్నాయి. ఖాళీ స్థలాల యజమానులతో సంప్రదించి ఆ ఏరియాలలో చెట్లు మరియు గడ్డి తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**శ్రీ గుండారపు హరిబాబు, 26వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

70/314- 26వ డివిజనులోని హిందూ స్మశాన వాటికను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేయుటకుగాను దానిలోని క్రిమేషన్ చేయు గోడలు, స్నానం చేయుటకు ట్యాపులు, గదులు, క్రిమేషన్ షెడ్డులు మొత్తము బాగుచేయుటకు యం.పి గారి ఫండ్ నుండి 6 లక్షలు ఇచ్చియున్నారు మరియు దాతలు కూడా సహాయము చేయుటకు సిద్ధముగా ఉన్నారు.

కావున ఈ స్మశానవాటికను త్వరితగతిన పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

71/315- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారిచే నియమించబడిన 10వ పే-రివిజన్ కమీషన్ వారి సూచనల మేరకు NMR / Full Time Contingent ఉద్యోగస్తులు ఎవ్వరైతే ది.25-11-1993నకు ముందుగా నియమింపబడి పనిచేయుచూ 20 సంవత్సరముల సర్వీసు పూర్తి చేసియున్న వారిని Regularise చేయవలసినదిగా 10th PRC రిపోర్టులో సూచించినారు. సదరు పే-రివిజన్ కమీషన్ యొక్క సూచనల మేరకు విజయవాడ నగరపాలక సంస్థలో ది.25-11-1993నకు ముందుగా నియమింపబడి పనిచేయుచూ, 20 సంవత్సరముల సర్వీసు పూర్తిచేసిన Time Scale NMR ఉద్యోగస్తుల యొక్క సర్వీసులను Regularise చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను (దీనితోపాటు PRC Report ను జతపర్చుచున్నాను). మరియు ప్రస్తుతం వారు పనిచేయుచున్న క్యాడర్లలోనే వారిని నియమించవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:**

72/316- 49వ డివిజను పాత రాజరాజేశ్వరీపేటలో పాత బీరువాల కంపెనీ (చెఱువులో) సి.సి రోడ్లు, సైడు డ్రైన్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి వసతులు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాళ్ళకి కనీసం త్రాగటానికి కుడా మునిసిపల్ వాటర్ పైపు లైను లేదు. ఈ ప్రాంతంలో చిన్నపాటి వర్షం వస్తే మోకాళ్ళ లోతు నీరు వస్తుంది. వర్షం వచ్చినపుడు చిన్న పిల్లలు స్కూల్స్‌కీ, ఉద్యోగులు ఆఫీసులకి వెళ్ళడానికి చాలా ఇబ్బందులు పడుతున్నారు. కనీస అవసరాలు కూడా లేక ఇబ్బంది పడుతున్నారు. వీళ్ళకి తక్షణమే సి.సి రోడ్లు, ఇరువైపులా సైడు డ్రైన్లు, వాటర్ పైపులైను వేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీ భవకుమార్ బొప్పన, 3వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-**

73/317- నగరంలోని రింగ్ రోడ్డు నుండి ఏలూరు రోడ్డు వెళ్ళుటకు 8వ డివిజన్‌లోని గుణదల ఇ.యస్.ఐ. హాస్పిటల్ సమీపంలోని పుల్లేటి డొంక రోడ్డు సౌకర్యవంతమైన మార్గం కావటం వల్ల ఈ మార్గం నిత్యం రాకపోకలతో రద్దీగా వుంటుంది. ఈ రోడ్డుకు ఇరు వైపుల ఆక్రమణలు పెరిగిపోవటంవల్ల ఈ మార్గంలో ప్రయాణం ప్రమాదకరంగా మారింది. అనేకమార్లు మార్గంలో ప్రమాదాలు జరిగినాయి. కావున, పుల్లేటి డొంక రోడ్డులోని ఆక్రమణలు తొలగించి, అవుట్‌ఫాల్ డ్రైన్‌ను నిర్మించి, రోడ్డు విస్తీర్ణ పనులు వెంటనే చేపట్టి, రోడ్డు, అవుట్‌ఫాల్ డ్రైయిన్‌ను నిర్మించవలసినదిగా కోరుచున్నాను.

74/318- 3వ డివిజన్‌లోని అమ్మ కళ్యాణ మండపం నుండి క్రీస్తురాజపురం మీదుగా ఇ.యస్.ఐ. హాస్పిటల్ ప్రాంతం వరకు నిత్యం రాకపోకలతో రద్దీగా వుంటుంది. ఈ మార్గం నందు తరచూ ప్రమాదాలు జరుగుతూ వున్నందున, ఈ మార్గములో రోడ్డు విస్తీర్ణ పనులు చేపట్టి, రోడ్డు మధ్యలో డివైడర్, స్ట్రీట్ లైట్స్ వేయవలసినదిగా కోరుచున్నాను. అదే విధముగా అవుట్ ఫాల్ డ్రైన్ రోడ్డుకు ఒక వైపే వున్నందున, మరొక వైపు కూడా అవుట్‌ఫాల్ డ్రైన్‌ను నిర్మించి, అక్కడక్కడా రోడ్ల మధ్యలో కల్వర్టులను ఏర్పాటుచేసి, మరో డ్రైన్ ద్వారా మురుగునీరు మళ్ళించవలసినదిగా కోరుచున్నాను. కావున, అధికారులు రోడ్డు విస్తరణ పనులకు అంచనాలు రూపొందించి ఈ ప్రాంతంలో ట్రాఫిక్ సమస్యలను తీర్చవలసినదిగా ప్రతిపాదించడమైనది.

**శ్రీమతి పి.ఝాన్సీలక్ష్మి, 18వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-**

75/319- జన్మభూమి కమిటీలలో అధికార పార్టీ కార్యకర్తల Involvement ను వ్యతిరేకిస్తూ complete గా జన్మభూమి కమిటీని రద్దు చేయవలసినదిగా ప్రతిపాదించడమైనది.

<<>>

**ది.03-11-2015 మంగళవారము ఉదయము గం.10.30 ని.లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

76/320- విజయవాడ నగరపాలక సంస్థ, కార్పోరేషన్ డివిజన్ నెం.13లో గల లబ్బీపేట బృందావన కాలనీలోని A Block నందు 1532 చ.గ. స్థలములో గల ఆఫీసర్స్ క్వార్టర్స్ నిరుపయోగముగా వుండి ఏవిధమైన ఆదాయము లేక నివాసయోగ్యముగా లేకపోవుట వలన సదరు క్వార్టర్సు స్థానములో రెసిడెన్షియల్ అపార్టుమెంట్లను, PPP విధానములో విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే 30 రెసిడెన్షియల్ అపార్టుమెంట్లు నిర్మాణము చేయుట జరిగినది. 30 రెసిడెన్షియల్ అపార్టుమెంట్ ప్లాట్స్‌లో 50% నగరపాలక సంస్థకు (15 ప్లాటులు) మిగిలిన 50% బిల్డర్ స్వాధీనపరచుకొని విక్రయించుకొనే ప్రతిపాదనతో విశాఖ ఇన్‌ఫ్రా ప్రాజెక్ట్ ప్రైవేట్ లిమిటెడ్ వారిచే అపార్టుమెంట్లు నిర్మాణము చేయుట జరిగినది. సదరు బిల్డర్ వాటాగా ఉన్న 15 ప్లాటులు బిల్డర్ విక్రయించుకొనుట జరిగినది.

కమీషనరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీసు టాక్స్, గుంటూరు వారు లబ్బీపేట, బృందావన్ కాలనీలో గల బృందావన్ ప్లాటులలో 6 ప్లాటులను కొనుగోలు చేయుటకు సిద్ధముగా ఉన్నామని మరియు సదరు ప్లాటులకు రూ.4.6 కోట్లు చెల్లించుటకు అంగీకారము తెలియజేయుచూ విక్రయించవలసినదిగా కోరినందున సదరు 6 ప్లాటులను కమీషనరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీసు టాక్స్, గుంటూరు వారికి విక్రయించు విషయములో నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందుంచగా ది.05-08-2015న గల కౌన్సిల్ తీర్మానము నందు తీర్మానము నెం.18/124 నందు ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.

కౌన్సిల్ తీర్మానమును అనుసరించి, 6 ప్లాటులను కమీషనరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీసు టాక్స్, గుంటూరు వారికి విక్రయించు విషయములో అనుమతి కొరకు ప్రభుత్వము వారికి ది.27-08-2015న లేఖ వ్రాయుట జరిగినది.

ది.16-10-2015న గల ప్రభుత్వము వారి మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ మరియు అర్బన్ డెవలప్‌మెంట్ డిపార్ట్‌మెంట్ వారి మెమో నెం.52039/H2/2015 (Doc No.2370) నందు లబ్బీపేట, బృందావన్ కాలనీలో గల వినయ్‌గర్ అపార్ట్‌మెంట్‌లో ఖాళీగా ఉన్న ప్లాటులలో ఈ దిగువ తెల్పిన 6 ప్లాటులను కమీషనరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీసు టాక్స్, గుంటూరు వారికి రూ.4.60 కోట్లకు విక్రయించుటకు అనుమతి యిచ్చుట జరిగినది.

| Sl.No. | Flat No. | Floor | Extent in Sq. ft. | Amount Rs. |
|---|---|---|---|---|
| 1 | 204 | 1st | 1439 | 73,00,000/- |
| 2 | 302 | 2nd | 1439 | 73,00,000/- |
| 3 | 401 | 3rd | 1669 | 84,00,000/- |
| 4 | 404 | 3rd | 1439 | 73,00,000/- |
| 5 | 601 | 5th | 1669 | 84,00,000/- |
| 6 | 604 | 5th | 1439 | 73,00,000/- |
| **Total Rs.** | | | | **4,60,00,000/-** |

పై తెల్పిన లబ్బీపేట, బృందావన్ కాలనీలో గల వినయ్‌గర్ అపార్ట్‌మెంట్‌లో ఖాళీగా ఉన్న ప్లాటులలో 6 ప్లాటులను కమీషనరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీసు టాక్స్, గుంటూరు వారికి రూ.4.60 కోట్లకు విక్రయించుటకు ప్రభుత్వము వారు అనుమతి యిచ్చినందున, సదరు ప్లాటులు కమీషనరు ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీసు టాక్స్, గుంటూరు వారికి విక్రయించు విషయములో తగు నిర్ణయము కొరకు కౌన్సిల్ వారి ముందు ఉంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.
(Rc.N5-146487/2015)

77/321- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరములకు ది.02-06-2014 నుండి పెంచుతూ జారీచేసిన ప్రభుత్వ ఉత్తర్వులను, విజయవాడ నగర పాలక సంస్థ ఉద్యోగులకు కూడా వర్తింపచేయుటకై రాష్ట్ర ప్రభుత్వము తగు చర్యలు తీసుకొనవలసినదిగా విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ వారు చేసిన తీర్మానము నెం.296, Dt.07-10-2014ను చదవడమైనది.

సదరు తీర్మానము ప్రకారము ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వము వారు జి.ఓ.యం.యస్. నెం.191, యం.ఎ. అండ్ యు.డి. డిపార్టుమెంటు ది.31-08-2015 లో విజయవాడ మరియు గ్రేటర్ విశాఖపట్నం నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులకు ది.02-06-2014 నుండి పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరములకు పెంచుతూ ఉత్తర్వులు జారీచేసినారు.

సదరు ప్రభుత్వ ఉత్తర్వులు ప్రకారము ది.02-06-2014 నుండి విజయవాడ నగరపాలక సంస్థలో 58 సంవత్సరముల వయస్సుకు పదవీ విరమణ చేసిన ఈ దిగువ తెలిపిన ఉద్యోగులు ది.01-09-2015న విధులలోకి చేరుటకు అనుమతి కోరగా ఆఫీసు వారు సదరు ఉద్యోగులను

విధులలోకి చేరుటకు అనుమతి మంజూరు చేయడమైనది.

| వరుస నెం. | ఉద్యోగి పేరు సర్వశ్రీ | హోదా | పదవీవిరమణ చేసిన తేది |
|---|---|---|---|
| 1 | జె.నాగేంద్రరావు | సూపరింటెండెంట్ | 31-01-2015 |
| 2 | బి.సాంబశివరావు | సూపరింటెండెంట్ | 31-05-2015 |
| 3 | కె.పి.కె.సంధ్య | సూపరింటెండెంట్ | 31-05-2015 |
| 4 | బి.యస్.యస్.కుమార్ | సీనియర్ అసిస్టెంటు | 30-04-2015 |
| 5 | కె.లక్ష్మణరావు | సీనియర్ అసిస్టెంటు | 30-06-2015 |
| 6 | జె.పద్మావతి | జూనియర్ అసిస్టెంటు | 30-06-2015 |
| 7 | యం.ఐజాక్ | జూనియర్ అసిస్టెంటు | 31-07-2015 |
| 8 | వి.వెంకటేశ్వర్లు | జూనియర్ అసిస్టెంటు | 30-09-2014 |
| 9 | బి.సత్యనారాయణ | టైపిస్టు | 30-04-2015 |
| 10 | యం.అరుణ కుమారి | సోషల్ వర్కరు | 31-07-2014 |
| 11 | వి.జయరాముడు | రికార్డు అసిస్టెంటు | 30-04-2015 |
| 12 | యం.డి.అక్బర్ | వర్కు ఇన్స్పెక్టర్ | 30-04-2015 |
| 13 | యన్.సోమేశ్వరరావు | వర్కు ఇన్స్పెక్టర్ | 31-05-2015 |
| 14 | యు.శివయ్య | వర్కు ఇన్స్పెక్టర్ | 30-04-2015 |
| 15 | సి.హెచ్.వీరయ్య | వర్కు ఇన్స్పెక్టర్ | 31-07-2015 |
| 16 | డి.కృష్ణ | ఫిల్టర్ బెడ్ ఆపరేటర్ | 28-02-2015 |
| 17 | బి.సాంబశివరావు | ఎలక్ట్రీషియన్ | 30-06-2015 |
| 18 | డి.రాజేంద్రప్రసాద్ | ఎలక్ట్రీషియన్ | 30-06-2014 |
| 19 | బి.షరీఫ్ | పైప్ లైన్ ఫిట్టర్ | 31-07-2015 |
| 20 | యం.డి.బేగ్ | పైప్ లైన్ ఫిట్టర్ | 31-08-2014 |
| 21 | యం.వెంకటేశ్వర్లు | వైర్‌మెన్ | 31-01-2015 |
| 22 | డి.స్టీఫెన్‌బాబు | ట్యాప్ ఇన్స్పెక్టర్ | 31-07-2015 |
| 23 | బి.సంజీవరావు | వైర్‌మెన్ | 31-07-2015 |
| 24 | వై. ఝాన్సీరాణి | టైపిస్టు టైమ్ స్కేలు యన్.యం.ఆర్ | 30-04-2015 |
| 25 | జె.డి.యన్.శాస్త్రి | బిల్లు కలెక్టరు | 31-07-2015 |
| 26 | యస్.సూర్యకుమార్ | బిల్లు కలెక్టరు | 30-04-2015 |
| 27 | డి.సుధాకర్ బాబు | బిల్లు కలెక్టరు | 30-04-2015 |

ఈ దిగువ తెలిపిన ఉద్యోగులు మరలా విధులలోకి చేరలేమని తెలియజేసినందున వారు ఇచ్చిన రిలన్‌క్విష్‌మెంటును ఆమోదించడమైనది.

| వరుస నెం. | ఉద్యోగి పేరు | హోదా | పదవీ విరమణ చేసిన తేది |
|---|---|---|---|
| 1 | పి.సంపత్‌కుమార్ | సూపరింటెండెంట్ | 30-04-2015 |
| 2 | యస్.యం.సుభాని | జూనియర్ అసిస్టెంటు | 31-07-2014 |
| 3 | కె.సూర్యనారాయణ | జూనియర్ అసిస్టెంటు | 30-06-2015 |
| 4 | కె.మైఖేలు | బిల్లు కలెక్టరు | 30-09-2014 |

కావున, ప్రభుత్వము వారు జారీచేసిన జి.ఓ.యం.యస్.నెం.191, యం.ఎ. అండ్ యు.డి. డిపార్టుమెంటు ది.31-08-2015 గల ఉత్తర్వులను రికార్డు చేయుటకు గాను, మరియు ఆఫీసు వారు తీసుకున్న చర్యలను ర్యాటిఫై చేయుటకుగాను కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది.

(Rc.C1-141673/2015)

78/322- శ్రీమతి కలపాల కృష్ణ మాధవి, SGT, రేపల్లె మున్సిపాలిటీ ఆంధ్రరత్న మునిసిపల్ ప్రాధమికోన్నత పాఠశాల నందు పనిచేయుచూ విజయవాడ నగరపాలక సంస్థకు వారి భర్త శ్రీ ఎన్. బాబూరావు, విజయవాడ దగ్గరలో ఇబ్రహీంపట్నంలో ఒక ప్రైవేటు స్కూల్‌లో పనిచేయుచున్నారని, వారి అత్త మామలు గుండె జబ్బుతో బాధపడుచున్నారని వారికి తమ సేవలు అవసరమని అందుపై విజయవాడ నగరపాలక సంస్థకు వచ్చుటకు నిరభ్యంతర సర్టిఫికెట్ కోరియున్నారు.

సదరు విషయమై ప్రస్తుతము విజయవాడ నగరపాలక సంస్థలో SGT Post ఖాళీ వున్నది. తదుపరి శ్రీమతి కలపాల కృష్ణ మాధవి, SGT, రేపల్లె మునిసిపాలిటీ ఆంధ్రరత్న మునిసిపల్ ప్రాధమికోన్నత పాఠశాల నుండి విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీపై వచ్చుటకు నిరభ్యంతర సర్టిఫికెట్ జారీ చేయు విషయమై వ్రాయబడిన ఆఫీసు సూచనను కౌన్సిల్ వారి ముందు ఉంచడమైనది. (ఆర్.సి.కె2-130279/2015).

79/323- 10వ పే-రివిజన్ కమీషన్ సిఫార్సులను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన ఆటోమాటిక్ అడ్వాన్సుమెంట్ పథకమునకు సంబంధించిన ఈ క్రింది ప్రభుత్వ ఉత్తర్వులను కౌన్సిల్ వారికి ఆమోదము కొరకు ఉంచడమైనది.

జి.ఓ.యం.యస్. నెం.68 ఫైనాన్స్ (హెచ్.ఆర్.యం.వి.-పి.సి.) డిపార్టుమెంటు, ది: 12-06-2015 నందు రివైజ్‌డ్ పే స్కేల్సు, 2010 కి సంబంధించి ఆటోమాటిక్ అడ్వాన్సుమెంటు పథకము వర్తింపచేయుచూ ఉత్తర్వులిచ్చినారు.

పై ప్రభుత్వ ఉత్తర్వులు రికార్డు చేయుటకు మరియు అమలుపరచుటకుగాను కౌన్సిల్ వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి.సి1-120905/2015).

కమీషనరు తరపున,
విజయవాడ నగరపాలక సంస్థ.

**Council Suppl. Agenda (U/s.88K)–November, 2015**

**విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు**

80/324- భారత ప్రభుత్వము వారు దేశములో ఉన్న 500 నగరములలో ప్రాధమిక మౌలిక సౌకర్యాలు మెరుగు పరచుటకు గాను ది. 25.06.2015వ తేదిన భారత ప్రధానమంత్రి, గౌ. శ్రీ నరేంద్ర మోడీ గారిచే ప్రతిష్టాత్మకముగా "అమృత్" (అటల్ మిషన్ ఫర్ రెజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్) పథకమును ప్రారంభించియున్నారు. అమృత్ పథకములో భాగముగా దేశములో 10 లక్షలు కంటే ఎక్కువ ఉన్న జనాభా నగరాలు మరియు 1 లక్ష కంటే ఎక్కువ ఉన్న జనాభా నగరాలకు ఈ దిగువ తెలిపిన ప్రాధమిక మౌలిక సౌకర్యాలు మెరుగు పరచుటకు చర్యలు తీసుకుంటారు.

1. మంచినీరు సరఫరా
2. మురుగునీటి సౌకర్యాలు
3. స్టారమ్ వాటర్ డ్రైన్స్
4. పాదచారుల ప్రజా రవాణా సౌకర్యాలు, పార్కింగ్ స్థలాలు
5. హరిత ప్రదేశాలు, పార్కులు ఏర్పాటు మరియు అప్గ్రేడ్ నగరాల్లో వసతి విలువ మెరుగుపరుస్తూ మరియు ముఖ్యంగా పిల్లలకు వినోద కేంద్రాలు ఏర్పాటు.

పై తెలిపినటువంటి మౌలిక సౌకర్యాలు సంబంధించి భారత ప్రభుత్వము వారు నిర్దేశించిన ప్రమాణాలకు అమృత్ పథకము క్రింద వచ్చు నగరాలలో ప్రస్తుతము ఉన్నటువంటి మౌలిక సౌకర్యాల యొక్క స్థితిగతుల మధ్య ఉన్న వ్యత్యాసమును తెలియపరచలసినదిగా కోరబడినది. భారత ప్రభుత్వము వారు సదరు నగరాలలో మౌలిక సౌకర్యాలలో ఉన్న వ్యత్యాసములను పరిశీలించిన పిమ్మట, ఏఏ నగరాలలో అయితే భారత ప్రభుత్వము వారు నిర్దేశించిన ప్రమాణాల కంటే తక్కువ ఉన్న నగరాలను విశ్లేషించి ఆయా నగరాలకు అవసరమైన ప్రాధమిక మౌలిక సౌకర్యాలను అమృత్ పథకము క్రింద మంజూరు చేసెదరు. సదరు పై తెలిపిన ప్రాధమిక మౌలిక సౌకర్యాలలో భారత ప్రభుత్వము వారు మౌలిక వసతుల కల్పన ప్రాధాన్యతాక్రమము ఈ క్రింది చూపిన విధముగా నిర్ణయించటమైనది.

1. మంచినీరు సరఫరా
2. భూగర్భ మురుగునీటి సరఫరా వ్యవస్థకు
3. స్టారమ్ వాటర్ డ్రైన్స్
4. అర్బన్ టాన్స్పోర్టేషన్

వీటితోపాటు పార్కుల అభివృద్ధి తప్పక చేపట్టవలసినదిగా భారత ప్రభుత్వము వారు నిర్ణయించడమైనది.

అమృత్ పథకములో భాగముగా కేంద్ర ప్రభుత్వం / రాష్ట్ర ప్రభుత్వ / స్థానిక సంస్థల్లో వాటా నిధుల క్రమము ఈ క్రింది విధముగా సూచించడమైనది.

**"10 లక్షల జనాభా కన్న ఎక్కువ ఉన్న నగరాలకు ప్రాజెక్ట్ ఖర్చులో మూడవ వంతు భారత ప్రభుత్వ వాటా గా ఇచ్చుచూ మిగిలిన ఖర్చును రాష్ట్ర మరియు పట్టణ స్థానిక సంస్థల వాటాగా అమృత్ నిబంధనల నందు పొందుపరచియున్నారు."**

విజయవాడ నగరపాలక సంస్థ నందు జనాభా 10 లక్షల కంటే ఎక్కువ జనాభా ఉండుటచే పైన తెలిపిన విధముగా ప్రాజెక్ట్ ఖర్చులో 33.33% భారత ప్రభుత్వ వాటాగా ఇచ్చుచూ మిగిలిన ఖర్చును రాష్ట్ర ప్రభుత్వము మరియు విజయవాడ నగరపాలక సంస్థ నిధులు నుండి భరించవలసియున్నది.

కావున పై విషయములను కౌన్సిల్ వారి దృష్టికి తెలియపరుచుచూ, సదరు అమృత్ పథకము క్రింద భారత ప్రభుత్వ నిభందనల ప్రకారము ప్రాధాన్యతల అనుగుణంగా విజయవాడ నగరపాలక సంస్థ ఏదైన ప్రాజెక్ట్ మంజూరు అయిన ఎడల పై తెలిపిన విధముగా రాష్ట్ర ప్రభుత్వము వారు నగరపాలక సంస్థ వాటాను నిర్దేశించిన మీదట, విజయవాడ నగరపాలక సంస్థ ఆ వాటాను సాధారణ నిధులు నుండి ఖర్చు చేయుటకు అనుమతి ఇచ్చుటకు కౌన్సిల్ వారి ముందుంచడమైనది.

(Rc.E9-134307/2015)

81/325- డైరెక్టర్ ఆఫ్ మున్సిఫల్ ఆడ్మినిస్ట్రేషన్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారు తమ లేఖ నెం.3344/15/M3, ది.19.09.2015 నందు పురపాలక సంఘము / నగరపాలకసంస్థలు నుండి ఉత్పన్నమగు వ్యర్థ పదార్థముల నుండి విద్యుత్ ఉత్పత్తి చేయు ప్రాజెక్ట్‌ను స్థాపించుటకుగాను రాష్ట ప్రభుత్వమువారు టెండర్లల ద్వారా **"ప్రాజెక్టు డెవలపర్స్"** ను ఎంపిక చేయుటకు జరుగుచున్నది. దీనికి అనుగుణముగా ప్రభుత్వము వారు Cluster-4 నందు విజయవాడ నగరపాలకసంస్థకు రోజుకు ఉత్పత్తి అవుతున్న 525 MT చెత్తను గుంటూరు జిల్లాలో చిలకలూరిపేట రోడ్డు నందు గల నాయుడుపేటలో 76.26 సెంట్లు గల స్థలములో ప్రాజెక్టు డెవలపర్స్ స్థాపించుచున్నారు కావున విజయవాడ నగరపాలక సంస్థకు రోజుకు ఉత్పత్తి అవుతున్న 525 MT చెత్తను గుంటూరు జిల్లాలో చిలకలూరిపేట రోడ్డు నందు గల నాయుడుపేటలో 76.26 సెంట్లు గల స్థలములో చెత్తను తరలించుటకు ఈక్రింద పేర్కొనబడిన షరతులకు లోబడి కౌన్సిల్‌వారి ఆమోదముతో తెలియపరచవలసినదిగా తెలియజేసినారు.

1. పురపాలక సంఘములు / నగరపాలక సంస్థలు ప్రాజెక్టు డెవలపర్స్ కు తమ తమ పట్టణాలలో ఉత్పత్తి అయ్యే వ్యర్థ పదార్థాలను సాలిడ్ వేస్ట్ ప్రతి రోజు క్రమం తప్పకుండా సరఫరా చేయుటకు ఒప్పందం కుదుర్చుకొనవలసి వున్నది. ఈ వేస్ట్ టూ ఎనర్జీ ప్రాజెక్టు నుండి ఉత్పత్తి అయిన శక్తి (పవర్)ని రాష్ట్రంలోని పవర్ సప్లయి (పంపిణి) కంపెనీలు 25 సంవత్సరముల పాటు ఆమోదించబడిన రుసుము చెల్లిస్తూ కొనుగోలు చేయుటకు ఏర్పాట్లు చేయబడుచున్నవి. తద్వారా మన వ్యర్థపదార్థములు సక్రమమైన పద్ధతిలో పునర్వినియోగ ప్రక్రియ ద్వారా తిరిగి ఉపయోగకరమైన శక్తి వనరులుగా మార్చబడి విద్యుత్ అవసరాలను కొంత వరకు తీర్చగలుగుతాయి.

2. పురపాలక సంఘాలలో / మునిసిపల్ కార్పోరేషన్లు యందు చెత్తను మున్సిపల్ సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ & హ్యాండ్లింగు రూల్స్ 2000 లోని నియమ నిబంధనలకు అనుగుణంగా మరియు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్, న్యూ ఢిల్లీ వారి ఆదేశముల మేరకు చెత్తను సేకరణ, వేరు పరచుట, భద్రపరచుట, రవాణా, ప్రాసెసింగ్ మరియు డిస్పోస్ చేయవలసి వున్నది. ప్రస్తుతము నిబంధనలకు అనుగుణంగా చెత్త సేకరణ, వేరు పరచుట ప్రాసెసింగ్ మొదలగునవి జరుగనందున సదరు నష్టములకు పురపాలక సంఘాలు/ కార్పోరేషనులు పూర్తి భాధ్యత వహించవలసి వుండును. చెత్తతో విద్యుత్ ఉత్పత్తి చేయు ప్రాజెక్టులను నిర్వహించుట వలన ఈ దిగువ తెలిపిన ఉపయోగములు కలవు మరియు దీనికి గాను పురపాలక సంఘాలు / నగరపాలక సంఘాలు తప్పని సరిగా చేపట్టవలసిన పనులు కొన్ని కలవు.

**<u>I. చెత్తతో (సాలిడ్ వేస్ట్) విద్యుత్ తయారీ ప్రాజెక్ట్ వలన పురపాలక సంఘాలు / నగరపాలక సంస్థలకు కలుగు ఉపయోగములు:-</u>**

1. పెద్ద పెద్ద విస్తీర్ణములలో చెత్తను వేయుటకు స్థలమును సేకరించవలసిన అవసరము ఉండదు.
2. చెత్తను వేయుట వలన చుట్టు ప్రక్కల పరిసరాలు లేదా భూగర్బ జలాలు/ నీటి వనరులు కలుషితం అయ్యే ప్రమాదం వుండదు.
3. పబ్లిక్ ప్రైవేటు పార్టనర్‌షిప్‌లో ఈ చెత్త నుండి విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణం జరుగుచున్నందున పురపాలక సంఘాలకు ఆర్థిక భారము ఉండదు. చెత్తను ఏజెన్సీకి యిచ్చినందుకు గాను పురపాలక సంఘము ప్రాజెక్టు డెవలపర్‌నకు ఎటువంటి మొత్తమును ఫీజు రూపేణా చెల్లించవలసిన అవసరము వుండదు. దీని వలన స్థానిక సంస్థలపై ఆర్థిక భారం తగ్గుతుంది.
4. పురపాలక సంఘాలలో పారిశుద్ధ్యం మెరుగుపడుతుంది.
5. పురపాలక సంఘాలకు ప్రాజెక్టు డెవలపర్ ద్వారా అందు ప్రోత్సాహకముల వివరముల షీటు జతపరచడమైనది.
6. పురపాలక ఘన వ్యర్థాల నిర్వహణ నియమములు, 2000 (MSW (M&H) Rules -2000) మరియు జాతీయ గ్రీన్ ట్రిబ్యునల్ న్యూ ఢిల్లీ మార్గదర్శక సూత్రాల / ఉత్తర్వుల ప్రకారము ఘన వ్యర్థ పదార్థాల సురక్షిత నిర్వహణ మొదలగునవి సాధ్యమవుతుంది.
7. అంతర్జాతీయ ప్రసిద్ధి గాంచిన సంస్థలలో ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యంతో వేస్ట్ టు ఎనర్జీ ప్రాజెక్టులను అమలు చేసే అవకాశం పట్టణ స్థానిక సంస్థలకు లభిస్తుంది.
8. వ్యర్థ పదార్థాల సమర్థ డెలివరీ (నిర్వహణ)కు గాను పట్టణ స్థానిక సంస్థలకు ఆర్థిక ప్రోత్సాహకాలు అందే అవకాశము వున్నది.

9. ఒక వేళ పురపాలక సంఘము / నగరపాలక సంస్థల ప్రాజెక్టు వద్దకు అందించిన ఘన వ్యర్థపదార్థాల నుండి ప్రాజెక్టు డెవలపర్స్ (75% PLF - Plant Load Factor) ఎక్కువగా విద్యుత్‌ను తయారు చేయగలిగినట్లయితే ఆ సంస్థలో వచ్చిన టారిఫ్ మొత్తము 20% ను ఆర్థిక ప్రోత్సాహకంగా పురపాలక సంఘము / నగరపాలక సంస్థలకు చెల్లిస్తారు. ఈ విధముగా వచ్చిన ప్రోత్సాహక మొత్తమును ఒకే క్లస్టర్ లో వున్న వివిధ పురపాలక సంఘములు పంచుకొను నిమిత్తము అదే క్లస్టర్‌లో వున్న వివిధ పురపాలక సంఘాలు /వారిలో వారు ఒక అంగీకార పత్రము వ్రాసుకొనవలసి వుండును.

10. చెత్త నుండి విద్యుత్ తయారీ ప్రాజెక్టు విజయవంతం కావడానికి పురపాలక సంఘాల మునిసిపల్ కార్పోరేషన్ కృషి తప్పనిసరి కాబట్టి ప్రాజెక్టు అగ్రిమెంటు ప్రకారము అంగీకరించిన పరిమాణములో చెత్తను తప్పనిసరిగా ప్రాజెక్టు డెవలపర్‌నకు సరఫరా చేయవలసి వుండును.

11 (ఎ) అంగీకరించిన పరిమాణములో 80% లేదా ఆ పైన చెత్తను సరఫరా చేసిన యెడల ఎటువంటి నష్ట పరిహారము ప్రాజెక్టు డెవలపర్‌నకు చెల్లించవలసిన అవసరము లేదు.

(బి) 80% కన్నా తక్కువ చెత్తను సరఫరా చేసిన పురపాలక సంఘము వారు ప్రాజెక్టు డెవలపర్‌నకు నష్టపరిహారము యిందుతో జతపరచిన పట్టిక ప్రకారము చెల్లించవలసి వుండును.

**II. ప్రాజెక్టు విజయవంతంగా నిర్వహించుటకు గాను పురపాలక సంఘం తీసుకొనవలసిన బాధ్యతలు**

1. చెత్త అంగీకరించిన పరిమాణములో ప్రాజెక్టు డెవలపర్‌నకు పురపాలక సంఘం వారు స్వంత రవాణా ఖర్చులతో ప్రాజెక్టు స్థలము వద్దకు సరఫరా చేయవలసిన వుండును. రవాణా వాహనములకు అగు నిర్వహణ (మెయింటినెన్స్) తదుపరి ఖర్చులను పురపాలక సంఘము భరించవలసి వుండును.
2. చెత్త నుండి విద్యుత్ ప్రాజెక్టు ఏర్పాటు చేయుటకు లీడ్ (LEAD) పురపాలక సంఘాలు / కార్పోరేషనులు ప్రాజెక్టు స్థాపనకు అనుకూలమైన మరియు ఎటువంటి లిటిగేషన్ లేని స్థలములను సమకూర్చువలసి వుండును.
3. ప్రాజెక్టు స్థలములో ప్రాజెక్టుకు అవసరమైన నీటి వసతి కల్పించుటకు లీడ్ పురపాలక సంఘములు ప్రాజెక్టు డెవలపర్‌నకు సహకరించవలెను. దీనికి అగు ఖర్చు సంబంధిత ప్రాజెక్టు డెవలపర్స్ భరించగలరు.
4. చెత్త నుండి విద్యుత్ ప్రాజెక్టు నిర్మాణానికి అవసరమైన భవన నిర్మాణ అనుమతులను మంజూరు చేయవలెను / చేయించవలసి ఉండును.
5. ప్రాజెక్టు డెవలపర్‌కు ప్రాజెక్టు ప్లాంట్‌నకు అవసరమైన విద్యుత్ నీరు, మురుగు నీటి కాలువ, టెలి సాధనాలు మరియు ఇతర సేవలు పొందడంలో వినతి అందిన తరువాత 90 రోజులలోపు సేవ పొందు నిమిత్తం ULB లు సహకరించవలెను.
6. ఒప్పుకున్నంత వ్యర్థ పదార్థ పరిమాణంలో స్వంత రవాణా ఖర్చు ద్వారా ప్రాజెక్టు స్థలానికి రవాణా చేయవలెను మరియు రవాణా వ్యవస్థ అమలు ప్రమాణాలు అనుసరించవలెను.
7. పర్యావరణ ప్రభావ అంచనా మరియు పర్యావరణ క్లియరెన్సు అనుమతి పొందడంలో సహకరించవలెను.
8. సైట్ వద్ద ప్రాజెక్టు సౌకర్యాల కొరకు బిల్డింగ్ ప్లాన్ అనుమతి పొందడంలో ప్రాజెక్టు డెవలపర్‌కు సహకరించవలెను.
9. ఒప్పందం కుదుర్చుకున్న తేది నుండి 6 నెలలలోపు ఒక స్వతంత్ర ఇంజనీరును ప్రాజెక్టు ప్రారంభ ప్రగతి పర్యవేక్షణ కొరకు నియమించవలెను.
10. WTE ప్రాజెక్టు గ్రాంటు / నిధులు కొరకు వివరణాత్మక ప్రాజెక్టు నివేదికను పట్టణాభివృద్ధి శాఖ భారత ప్రభుత్వం వారికి పంపించవలెను.

III. **లీగల్ ULBs**:-

1. ప్రాజెక్ట్ స్థాపనకు అవసరమైన క్లియరెన్సులు, భూమి మరియు ఇతర సౌకర్యాలు కల్పించాలి.

2. WTE ప్రాజెక్ట్ కు నీటి సరఫరా చేయవలెను.

3. ప్రాజెక్టు డెవలపర్‌కు ప్రాజెక్టు ప్లాంట్‌నకు అవసరమైన విద్యుత్, నీరు, మురుగు నీటి కాలువ, టెలి సాధనాలు మరియు ఇతర సేవలు పొందడంలో వినతి అందిన తరువాత 90 రోజులలోపు సేవ పొందు నిమిత్తం ULBలు సహకరించవలెను.

4. పర్యావరణ ప్రభావ అంచనా మరియు పర్యావరణ క్లియరెన్సు అనుమతి పొందడంలో సహాయం చేయవలెను.

5. సైట్ వద్ద ప్రాజెక్టు సౌకర్యాల కొరకు బిల్డింగ్ ప్లాన్ అనుమతి పొందడంలో ప్రాజెక్టు డెవలపర్‌కు సహకరించవలెను.

IV. **ప్రాజెక్ట్ డెవలపర్:-**

1. చెత్త నుండి విద్యుత్ తయారు చేయుటకు ప్రాజెక్టు డెవలపర్ వివిధ పద్ధతులను MSW Rules - 2000 మరియు ఇతర సంబంధిత చట్టములకు లోబడి ఎంపిక చేసుకొనవచ్చును.

2. ప్రాజెక్టు స్థలము వద్ద వచ్చిన వ్యర్థ పదార్థములను స్వంత ఖర్చులతో సైంటిఫిక్ ల్యాండ్ ఫిల్ సైట్‌కు తరలించవలెను.

3. ప్రాసెసింగ్ చేయు స్థలము ప్లాంట్ వద్ద నుండి వ్యర్థములను ల్యాండ్ ఫిల్ సైట్‌నకు పంపి, సంబంధిత రూల్స్ ప్రకారము డిస్పోజ్ చేయవలెను.

4. చెత్తను విద్యుత్‌గా మార్చు ప్రక్రియలోవచ్చు ఉత్పత్తులు అనగా పవర్ ప్రాజెక్ట్ అగ్రిమెంట్‌ను అనుసరించి విద్యుత్‌ను మరియు ఇతర బై ప్రొడక్టులు అనగా కంపోస్టు, బయో గ్యాస్, కార్బన్ మార్కెటింగ్ చేసుకొనుటకు హక్కు ఉండును.

5. WTE ప్రాజెక్ట్ కొరకు వివిధ చట్టాలను (మున్సిపల్ సాలిడ్ వేస్ట్ - 2000 వరకే పరిమితం కాదు) అనుగుణంగా ప్రక్రియ సాంకేతికాలను ఎంచుకొను అవకాశం ప్రాజెక్టు డెవలపర్‌కి ఉంది.

6. పురపాలక వ్యర్థ పదార్థాల మొత్తంను శాస్త్రీయ పద్దతిలో నిర్వహిస్తూ ప్రాజెక్టులోని పనికిరాని వ్యర్థాలను డంపింగ్ యార్డ్‌కు స్వంత రవాణా ఖర్చు ద్వారా తరలించి శాస్త్రీయ పద్ధతిలో ల్యాండ్ ఫిల్ చేయవలెను.

7. ULB ల నుండి వ్యర్థ పదార్థాల లభ్యత ఉన్నంత వరకు ప్లాంట్‌ను అందుబాటులో ఉంచవలసి ఉండును.

కావున చెత్త ద్వారా విద్యుత్ తయారీ ప్రాజెక్టునకు ఎంపిక చేయబడిన ప్రదేశమునకు చెత్తను పురపాలక సంఘాలు స్వంత రవాణా ఖర్చులతో తరలించి ప్రాజెక్టు డెవలపర్‌నకు అందచేయు విషయమై మరియు పైన పేర్కొన్న వివిధ బాధ్యతలు స్వీకరించి, అంగీకరించుటపై, గౌరవ మేయరు గారి ముందస్తు అనుమతితో ఆఫీసు వారు తీసుకొన్న చర్యను ర్యాటిఫై చేయవలసినదిగా కౌన్సిల్ వారిని కోరుతూ వచ్చిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.V1-145573/2015).

82/326- కౌన్సిలు వారి తీర్మానము నెం.22/128ను చదవడమైనది.

అందుపై విజయవాడ నగరపాలక సంస్థ నందు పనిచేయుచున్న మినిమమ్ టైమ్ స్కేల్ ఎన్.ఎమ్.ఆర్‌లలో ఎవరైనా చనిపోయినచో ఎక్స్‌గ్రేషియా మరియు మట్టి ఖర్చులు సి.యం.ఇ.వై., డ్వాక్వా, గ్రూపుల నందు పనిచేయుచున్న వారికి కౌన్సిలు తీర్మానము నెం.82, తేది.04-08-2011; 96, తేది.03-11-2011; 128, తేది.12-06-2012 & 229, తేది.20-12-2013 ద్వారా అనుమతించినట్లుగా వీరికి కూడా చెల్లించు విషయములో కౌన్సిలు వారు తగు నిర్ణయము తీసుకొనవలసియున్నది. మరియు వారిలో చనిపోయిన వ్యక్తి కుటుంబ సభ్యులకు ఉద్యోగము

కల్పించుటకుగాను ప్రభుత్వము వారి ఉత్తర్వులు అవసరమని తెలియచేయుచూ కౌన్సిలు వారి ముందుంచిన ఆఫీసు రిమార్కులు చదవడమైనది.
(Rc.C5-151056/2015)

83/327 - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పుర పరిపాలన శాఖ మరియు అర్బన్ డవలప్‌మెంట్ G1 డిపార్ట్‌మెంట్ వారి ఉత్తర్వులు నెం. G.O Ms No.224, తేది.13-10-2015ను చదవడమైనది.

విజయవాడ నగరపాలక సంస్థ యందు వివిధ శానిటరీ డివిజన్‌లో సుమారుగా 2984 మంది డ్వాక్రా / సి.యం.ఇ.వై వర్కర్లు విధులను నిర్వహించుచున్నారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిపార్ట్‌మెంట్ ప్రిన్సిపల్ కార్యదర్శి మరియు కమీషనర్ యు.పి.ఏ G2 డిపార్ట్‌మెంట్ వారిచే జారీ చేయబడిన మెమో నెం.2795/G2/2013, తేది.22-02-2014 ప్రకారము అవుట్ సోర్సింగ్ పద్ధతిలో శానిటరీ వీధులు నిర్వహించు పనివారలకు నెలసరి వేతనము రూ.6,700/-ల నుండి రూ.8,300/-లకు పెంపుదల చేయుచూ ఉత్తర్వులు, జారీ చేసియున్నారు. సదరు ఉత్తర్వులు ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో శానిటరీ విధులు నిర్వహించు పనివారలకు వేతనము రూ.6,700/- నుండి రూ.8,300/-లకు పెంపుదల చేయుచూ ది.01-03-2014 నుండి రూ.8,300/- చొప్పున నెలకు చెల్లించుట జరుగుచున్నది.

ప్రభుత్వం వారి ఉత్తర్వులు నెం.G.O Ms No.224, తేది.13-10-2015 నందు నగరపాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ నందు విధులు నిర్వహించు పనివారలకు వేతనము రూ.8,300/- నుండి రూ.11,000/- లకు పెంపుదల చేయుచూ ఉత్తర్వులు జారీ చేసియున్నారు. సదరు ఉత్తర్వులు ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థలో అవుట్ సోర్సింగ్ పద్ధతిలో శానిటరీ విధులు నిర్వహించు పనివారలకు వేతనము రూ.8,300/- నుండి రూ.11,000/- లకు పెంపుదల చేయుచూ తక్షణము అమలు చేయవలసినదిగా ఆదేశించియున్నారు. సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వులను రికార్డు నిమిత్తము మరియు అమలు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ఆమోదము కొరుచూ కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F15-150812/2015)

84/328 - ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పుర పరిపాలన శాఖ మరియు అర్బన్ డవలప్‌మెంట్ G1 డిపార్ట్‌మెంట్ వారి ఉత్తర్వులు నెం. G.O Ms No.225, తేది.13-10-2015ను చదవడమైనది.

ది.10-07-2015 నుండి 25-07-2015 వరకు ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ యంప్లాయిస్ & వర్కర్స్ సమ్మెచేసినటువంటి కాలానికి వేతనము చెల్లింపును సమ్మె చేసిన కాలమునకు సమానముగా పబ్లిక్ హలిడేస్ నందు పని చేయు షరతులతో అనుమతించినారు సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వులను రికార్డు నిమిత్తము మరియు అమలు చేయు నిమిత్తము కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచన చదవడమైనది.
(Rc.F15-150812/2015)

85/329- ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం వారి ఉత్తర్వులు జి.ఓ.యం.యస్. నెం.191, తేది: 31-08-2015 ను చదవడమైనది.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం తమ ప్రభుత్వ ఉద్యోగుల పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరములకు పెంచుతూ జి.ఓ.యం.యస్.నెం.147, తేది.30-06-2014న ఉత్తర్వులు జారీ చేయటం జరిగినది. సదరు పదవీ విరమణ వయస్సును 60 సంవత్సరములును విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఉద్యోగులకు కూడా వర్తింపచేయవలసినదిగా కౌన్సిలు వారి తీర్మానం నెం.296, తేది.7-8-2014 నందు ప్రభుత్వం వారిని కోరడమైనది. ప్రభుత్వం వారు సదరు కౌన్సిలు వారి తీర్మానం ఆధారంగా విజయవాడ నగరపాలక సంస్థలో పనిచేయుచ్చు ఉద్యోగులకు కూడా పదవీ విరమణ వయస్సును 58 సంవత్సరముల నుండి 60 సంవత్సరములకు పెంచుతూ ఉత్తర్వులు జి.ఓ.యం.యస్.నెం.191, తేది.31-08-2015న జారీ చేయటం జరిగినది. సదరు ఉత్తర్వులు ది.2-06-2014వ తేది నుండి రిటైర్ అయిన ఉద్యోగులకు వర్తించునని తెలిపియున్నారు.

విజయవాడ నగరపాలక సంస్థ ప్రజారోగ్య శాఖలో పనిచేయుచున్న 7 గురు ఉద్యోగులు ది.2-6-2014 తరువాత రిటైర్ అయి ఉన్నారు. 1) శ్రీ జె.వెంకటేశ్వరరావు, డ్రైవర్ ది.30-06-2014న, 2) శ్రీమతి యం.వి.కాంతకుమారి, హెల్త్ ఎడ్యుకేటర్, ది.30-04-2015న (3) శ్రీ సి.హెచ్.బాలవర్ధిరాజు, శానిటరీ ఇన్‌స్పెక్టరు, ది.30-06-2015న (4) శ్రీ ఇల్లపు అప్పారావు,

డ్రైవర్, ది.30-06-15న, (5) శ్రీ ఇల్లపు కనకారావు, డ్రైవర్, ది.30-06-15న, (6) శ్రీ జి.ఏడుకొండలు, డ్రైవరు ది.30-06-15న మరియు (7) శ్రీమతి ఎ.అనూరాధ, మెటర్నరీ అసిస్టెంట్ ది.31-07-2015న పదవీ విరమణ చేయటం జరిగినది. వారందరూ సదరు ప్రభుత్వం వారి ఉత్తర్వులు ప్రకారం ది.1-9-2015న ఉదయం నుండి తమ జాయినింగ్ రిపోర్టులు సమర్పించియున్నారు.

సదరు ఉద్యోగస్తులను కౌన్సిలు వారి అనుమతికి లోబడి ది.1-09-2015 ఉదయం నుండి విధులలోనికి అనుమతించడమైనది. సదరు ఆఫీసు వారు తీసుకున్న చర్యను క్రమబద్ధము (ర్యాటిఫై) చేయవలసినదిగా కౌన్సిలు వారిని కోరుచున్న ఆఫీసు సూచన చదవడమైనది. (ఆర్.సి. యఫ్2-141643/2015)

86/330 - రాష్ట్ర ప్రభుత్వము 14వ ఆర్థిక సంఘ నిధులు 2015-2016 సంవత్సరమునకుగాను విజయవాడ నగరపాలక సంస్థకు జి.వో.ఆర్.టి. నెం.496, తేది:14-07-2015 ద్వారా రూ.11.89 కోట్లు కేటాయించుట జరిగినది. ఈ నిధులతో ఈ క్రింది తెలిపిన పనులు ఆమోదము కొరకు ప్రతిపాదించడమైనది.

| వ. నెం | పని పేరు | ఎస్టిమేటు అమౌంటు రూ.లక్షలలో |
|---|---|---|
| 1 | 32వ డివిజను కొండ పై GLSR నిర్మించుట | 125.00 |
| 2 | 25వ డివిజను కొండపై GLSR నిర్మించుట | 150.00 |
| 3 | గంగిరెద్దుల దిబ్బ ఫిల్టరేషన్ ప్లాంటు నుండి విజయవాడ తూర్పు నియోజకవర్గములో వివిధ ప్రదేశముల యందు నిర్మించిన రిజర్వాయర్లకు గ్రావిటి మెయిన్ వేయుట | 734.00 |
| 4 | రిజర్వాయర్ల అవుట్‌లెట్ పైపులపై DI/DF వాల్వులు ఏర్పాటు చేయుట మరియు డిస్ట్రిబ్యూషన్ పైపు లైనుపై ఎయిర్ వాల్వు ఏర్పాటు చేయుట | 60.00 |
| 5 | 42వ డివిజను ఆంధ్రరత్న రోడ్డు నందు పాత ఆర్.సి.సి. పైపుల స్థానములో HDPE పైపులు ఏర్పాటు చేయుట. | 45.00 |
| 6 | డిస్ట్రిబ్యూషన్ పైపు లైను సింగ్‌నగర్, పాయకాపురం ఏరియాలలో వేయుట | 75.00 |
| | **మొత్తము రూ.** | **1189.00** |

(Rc.V1-144464/2010)

కమీషనరు తరపున,
విజయవాడ నగరపాలక సంస్థ.

## ది.03-11-2015 మంగళవారము ఉదయం గం.10.30 ని.లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు తీర్మానములు

### సభ్యుల హాజరు

1. శ్రీ కోనేరు శ్రీధర్,
   మేయరు మరియు సభాధ్యక్షులు.
2. శ్రీ గోగుల వెంకట రమణా రావు,
   డిప్యూటీ మేయరు.
3. శ్రీమతి పిన్నమనేని శివరంజని.
4. శ్రీమతి అపర్ణ దేవినేని
5. శ్రీ బొప్పన భవకుమార్
6. శ్రీమతి దాసరి మల్లేశ్వరి
7. శ్రీమతి కంచర్ల నాగ వెంకట శేషారాణి
8. శ్రీమతి షేక్ సహేరా బాను
9. శ్రీ జాస్తి సాంబశివరావు
10. శ్రీ మహమ్మద్ నజీర్ హుస్సేన్
11. శ్రీమతి కొత్త రమాదేవి.
12. శ్రీ చెన్నుపాటి గాంధీ
13. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
14. శ్రీ కావటి దామోదర రావు
15. శ్రీ మద్దా శివ శంకర్
16. శ్రీమతి చోడిశెట్టి సుజాత
17. శ్రీమతి పాల ఝాన్సీలక్ష్మి
18. శ్రీమతి వీరమాచినేని లలిత
19. శ్రీమతి కోసూరు శైలజ
20. శ్రీ పల్లెం రవికుమార్
21. శ్రీ గొరిపర్తి వెంకట నరసింహారావు
22. శ్రీ చందన సురేష్
23. శ్రీ ఉమ్మడి వెంకటేశ్వర రావు.
24. శ్రీ గుండారపు హరిబాబు
25. శ్రీ షేక్ హబీబుల్లా
26. శ్రీ యేదుపాటి రామయ్య
27. శ్రీమతి బత్తిపాటి సంధ్యా రాణి
28. శ్రీమతి గుర్రం కనకదుర్గ
29. శ్రీమతి నాగోతి నాగమణి
30. శ్రీమతి కొరికాని అనురాధ
31. శ్రీ వెనుతురిమిల్లి హరనాధ స్వామి
32. శ్రీమతి సుకాషి సరిత
33. శ్రీమతి టిప్పరమల్లి జమలపూర్ణమ్మ
34. శ్రీమతి షేక్ బీ జాన్‌బి
35. శ్రీమతి గాదె ఆదిలక్ష్మి
36. శ్రీ కొణపర్తి వెంకటేశ్వర రావు
37. శ్రీ ఉత్తమ్‌చంద్ భండారీ
38. శ్రీమతి పైడిమాల సుభాషిణి
39. శ్రీ ముప్పా వెంకటేశ్వర రావు
40. శ్రీమతి కొండపల్లి అనసూయ
41. శ్రీ కాకు మల్లికార్జున యాదవ్
42. శ్రీ ఆత్కూరి రవికుమార్
43. శ్రీ పిన్నంరాజు త్రిమూర్తి రాజు
44. శ్రీ గండూరి మహేష్
45. శ్రీమతి బండి నాగేంద్ర పుణ్యశీల
46. శ్రీమతి అల్లు వెంకట జయలక్ష్మి
47. శ్రీ బుల్లా విజయ కుమార్
48. శ్రీమతి కోటిబోయిన దుర్గా భవాని
49. శ్రీమతి ఎరుబోతు శ్రావణి
50. శ్రీమతి మహ్మద్ కరీమున్నీసా
51. శ్రీమతి పిరియా జగదాంబ
52. శ్రీమతి బుగత ఉమామహేశ్వరి
53. శ్రీ నందెపు జగదీష్
54. శ్రీమతి అవుతు శ్రీ శైలజ

కో- ఆప్టెడ్ సభ్యులు :

1. శ్రీ సిద్దెం నాగేంద్ర రెడ్డి
2. శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి
3. శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి
4. శ్రీ మహ్మద్ ఫాతుల్లా
5. శ్రీ కోలపల్లి గణేష్

ఎక్స్-అఫిషియో సభ్యులు :

1. శ్రీ గద్దే రామ్మోహన్, ఎం.ఎల్.ఏ.,
   విజయవాడ తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు
2. శ్రీ బొడ్డు నాగేశ్వర రావు, ఎం.ఎల్.సి.,

సభకు గౌరవ మేయరు శ్రీ కోనేరు శ్రీధర్ గారు అధ్యక్షత వహించినారు.

| | |
|---|---|
| 1/245 | ది.05-08-2015న జరిగిన సమావేశపు తీర్మానములను ధృవపర్చుటమైనది. |
| 2/246 | ప్రశ్నలు మరియు జవాబులు. |
| 3/247 | కేటాయించుచూ R & B రేట్ల ప్రకారము మున్సిపల్ కార్పోరేషన్‌కు అద్దె చెల్లించు విధముగా తీర్మానించడమైనది. |
| 4/248 | ఆమోదించడమైనది. |
| 5/249 | వాయిదా వేయడమైనది. |
| 6/250 | ఆమోదించడమైనది (11 ప్రత్యేక కమిటీల సభ్యుల జాబితా జతపర్చడమైనది). |
| 7/251 | నిరాకరించటమైనది. |

| | |
|---|---|
| 8/252 | ఆఫీసు వారు తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 9/253<br>66/310 | జి.వో.296 ప్రక్రియ ఆచరణలో ఉన్నందున తీర్మానము అవసరము లేదు. |
| 10/254 | ఆమోదించడమైనది. |
| 11/255 | స్త్రీల రక్షణ దృష్ట్యా ప్రజలకు అందుబాటులో ఉన్న షేక్ రాజా ఆసుపత్రి నందు నిర్భయ కేంద్రం ఏర్పాటుకు ఆమోదించడమైనది. |
| 12/256 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 13/257 | సి.ఆర్.డి.ఏ., వారిని తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 14/258 | ఆమోదించడమైనది. |
| 15/259 | స్వయం సహాయక సంఘములు వారి పనులు వారే చేసుకునే విధముగా ఎస్.ఎల్.ఎఫ్‌ల ద్వారా ఆ సంఘములలో చదువుకున్న వారిలో ఒకరిని రిసోర్సు పర్సన్‌గా ఎన్నుకొని వారికి శిక్షణ ఇప్పించి వారి ద్వారా సంఘ సభ్యులకు వివిధ సంఘ కార్యక్రమములలో శిక్షణ ఇప్పించుటకు మరియు ఎక్కువ సంఘములు ఉన్న డివిజనులలో మరొక రీసోర్సు పర్సన్ ఎన్నుకొనుటకు తీర్మానించడమైనది. |
| 16/260 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 17/261 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 18/262 | ప్రాధాన్యతా క్రమంలో అర్హులందరికి మంజూరు చేయుటకు తీర్మానించడమైనది. |
| 19/263<br>22/266<br>26/270<br>45/289<br>56/300<br>75/319 | రాష్ట్ర ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపరచుటకు తీర్మానించటమైనది. |
| 20/264<br>65/309 | సంబంధిత అధికారులకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా కోరడమైనది. |
| 21/265 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 23/267 | ఆమోదించడమైనది. |
| 24/268 | ఆమోదించడమైనది. |
| 25/269 | ఇప్పటికే ఒక మెటర్నిటి డాక్టరుని నియమించినందు వలన ఆసుపత్రికి అవసరమయ్యే అన్ని ఏర్పాట్లను చేయవలసినదిగా జాతీయ అర్బన్ హెల్త్ మిషన్ వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 27/271 | రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించడమైనది. |
| 28/272 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 29/273 | జాతీయ అర్బన్ హెల్త్ మిషన్ వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 30/274 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 31/275 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 32/276 | ఆమోదించడమైనది. |
| 33/277 | ఆమోదించడమైనది. |
| 34/278 | ఆమోదించడమైనది. |
| 35/279 | ఆమోదించడమైనది. |
| 36/280 | ఆమోదించడమైనది. |
| 37/281 | ఆమోదించడమైనది. |

| | |
|---|---|
| 38/282<br>39/283 | ప్రభుత్వ జి.వో.224, 225లు విడుదల అయినందున ది.13-10-2015 నుండి పెంచిన వేతనములు అమలు జరుపుటకు తీర్మానించడమైనది. |
| 40/284 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 41/285 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 42/286 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 43/287 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొమ్మని ఆఫీసు వారిని కోరుతూ ఆమోదించడమైనది. |
| 44/288 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొమ్మని ఆఫీసు వారిని కోరుతూ తీర్మానించడమైనది. |
| 46/290 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 47/291 | ఆమోదించడమైనది.(216/516, తేది: 14-11-2014 నాటి కౌన్సిలు ప్రతిపాదనను అనుసరించి) |
| 48/292 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 49/293 | గతములో తీర్మానము ఆమోదించినందున మరల తీర్మానము అవసరము లేదు. |
| 50/294 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 51/295 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 52/296 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 53/297 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 54/298 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 55/299 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 57/301 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 58/302 | ఆక్రమణలను తొలగించుటకు తీర్మానించడమైనది. |
| 59/303 | గౌరవ సభ్యురాలి అభ్యర్ధన మేరకు సదరు స్థలమును శుభ్రపరచి, అన్యాక్రాంతము కాకుండా చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది. |
| 60/304 | ఆమోదించడమైనది. |
| 61/305 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 62/306 | ఆయా హాస్పటల్ సిబ్బందితో పాటు సంబంధిత శానిటరి సిబ్బంది తగు చర్యలు తీసుకొనవలసినదిగా ఆమోదించడమైనది. |
| 63/307 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 64/308 | ఆమోదించడమైనది. |
| 67/311 | (సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా) తీర్మానము ఆమోదించడమైనది. |
| 68/312 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 69/313 | సంబంధిత అధికారులను తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది. |
| 70/314 | ఆమోదించడమైనది. |
| 71/315 | విజయవాడ నగరపాలక సంస్థలో గత 22 సంవత్సరములు పైబడి పనిచేస్తున్న టైమ్ స్కేలు ఎన్.యం.ఆర్‌ల కంటే ఎక్కువ ఖాళీలు ఉన్నందున, వీరిని రెగ్యులరైజ్ చేయుట వలన పెద్ద ఆర్థిక భారము ఉండనందున రాష్ట్ర ప్రభుత్వము వీరి సర్వీసులను క్రమబద్ధీకరించుటకు తక్షణమే తగు చర్యలు చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది. |
| 72/316 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |
| 73/317 | ప్రతిపాదన ఆమోదించడమైనది. |
| 74/318 | ఆఫీసు రిమార్కులు కోరడమైనది. |

| | |
|---|---|
| 76/320 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది.<br>పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీమతి బి. నాగేంద్ర పుణ్యశీల, వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు సవరణ తీర్మానము ప్రవేశపెట్టగా, శ్రీమతి షేక్ బీజాన్‌బీ; శ్రీమతి యం.డి. కరీమున్నీసా; శ్రీమతి బి. సంధ్యారాణి; శ్రీమతి పి. సుభాషిణి; శ్రీమతి టి. జమలపూర్ణమ్మ, శ్రీమతి ఎ. శ్రీ శైలజ గార్లు బలపర్చినారు మరియు<br>పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ (ఎం.) ఫ్లోర్ లీడర్ గారు సవరణ తీర్మానము ప్రవేశపెట్టగా, శ్రీమతి బి. నాగేంద్ర పుణ్యశీల, వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ మరియు శ్రీమతి షేక్ బీజాన్ బీ గార్లు బలపర్చినారు.<br><u>సవరణ తీర్మానము</u>:<br>"లబ్బీపేట బృంధావన్ కాలనీలో గల వినయ్‌గర్ అపార్టుమెంట్‌లో ఖాళీగా వున్న 6 ఫ్లాట్‌లను కమీషనర్ ఆఫ్ సెంట్రల్ ఎక్సైజ్ మరియు సర్వీస్ ట్యాక్స్, గుంటూరు వారికి విక్రయించు ప్రతిపాదన రద్దుపరచి, విజయవాడ నగరపాలక సంస్థ పరిపాలనా సౌలభ్యం కొరకు ఆ ఫ్లాట్‌లను కార్యాలయ అవసరముల కొరకు వినియోగించుటకు కేటాయించాలని తీర్మానించడమైనది."<br>పై సవరణ తీర్మానమునకు అనుకూలముగా 15 మంది సభ్యులు, వ్యతిరేకముగా 28 మంది సభ్యులు ఓటు వేసినారు.<br>కావున, పై సవరణ తీర్మానము వీగిపోయినది మరియు ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినది. |
| 77/321 | ఆఫీసు వారి సూచనలను ఆమోదించడమైనది. |
| 78/322 | వాయిదా వేయడమైనది. |
| 79/323 | ఆఫీసు వారి సూచనలను ఆమోదించడమైనది. |
| 80/324 | ఆఫీసు వారి సూచనను ఆమోదించడమైనది.<br>పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీమతి గాదె ఆదిలక్ష్మి, సి.పి.ఐ (ఎం.) ఫ్లోర్ లీడర్ గారు సవరణ తీర్మానము ప్రవేశపెట్టగా, శ్రీమతి బి. నాగేంద్ర పుణ్యశీల, వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ మరియు శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్ గార్లు బలపర్చినారు మరియు<br>పై ప్రతిపాదిత తీర్మానముపై శ్రీమతి బి. నాగేంద్ర పుణ్యశీల, వై.ఎస్.ఆర్.సి.పి. ఫ్లోర్ లీడర్ గారు సవరణ తీర్మానము ప్రవేశపెట్టగా, శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, శ్రీమతి సిహెచ్. సుజాత, శ్రీమతి పి.సుభాషిణి మరియు శ్రీమతి డి.మల్లేశ్వరి గార్లు బలపర్చినారు.<br><u>సవరణ తీర్మానము</u>:<br>"విజయవాడ నగరంలో అమృత్ పథకం ద్వారా మంజూరైన ప్రతి ప్రాజెక్టు పూర్తి వ్యయమును కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక నిధులు మంజూరుచేసి ఆయా ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని తీర్మానించడమైనది."<br>పై సవరణ తీర్మానమునకు అనుకూలముగా 16 మంది సభ్యులు, వ్యతిరేకముగా 28 మంది సభ్యులు ఓటు వేసినారు.<br>కావున, పై సవరణ తీర్మానము వీగిపోయినది మరియు ప్రతిపాదిత తీర్మానము ఆమోదించబడినది. |
| 81/325 | ఆఫీసు వారు తీసుకొన్న చర్యలను ర్యాటిఫైచేస్తూ తీర్మానించడమైనది. |
| 82/326 | ఆఫీసు వారు తెలిపిన రిమార్కుల ప్రకారము ప్రభుత్వము ఉత్తర్వులు వచ్చే విధముగా త్వరితగతిన చర్యలు చేపట్టాలని తీర్మానించడమైనది. |
| 83/327 | జి.వో.యం.యస్.నెం.224, తేది: 13-10-2015ను రికార్డు చేయుచూ అమలు చేయుటకు తీర్మానించడమైనది. |
| 84/328 | జి.వో.యం.యస్.నెం.225, తేది: 13-10-2015ను రికార్డు చేయుచూ అమలు చేయుటకు తీర్మానించడమైనది. |

| | |
|---|---|
| 85/329 | జి.వో.యం.యస్.నెం.191, తేది: 31-08-2015ను రికార్డు చేయుచూ ఆఫీసు వారు తీసుకొన్న చర్యలను ర్యాటిఫై చేస్తూ తీర్మానించడమైనది. |
| 86/330 | ఆమోదించడమైనది. |

**గౌరవ మేయర్ గారి ప్రకటనతో సాయంత్రం గం.6.45 ని.లకు సమావేశము ముగిసినది.**

సం./- పి.అరుణ్ బాబు,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
అదనపు కమీషనర్ (జనరల్)
విజయవాడ నగరపాలక సంస్థ,

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

కార్పోరేషన్ చట్టములోని 98వ సెక్షను ననుసరించి, విజయవాడ నగరపాలక సంస్థ కౌన్సిల్ తీర్మానము నెంబరు: 6/250, ది.03-11-2015 నందు ఈ క్రింది 11 ప్రత్యేక కమిటీల (సభ్యులతో సహా) ఏర్పాటుకు తీర్మానించడమైనది.

| వ.నెం | ప్రత్యేక కమిటి పేరు | సభ్యులు<br>సర్వశ్రీ |
|---|---|---|
| 1 | **ఆర్థిక ఆడిట్ ప్రత్యేక కమిటి** | 1) యేదుపాటి రామయ్య<br>2) బుగతా ఉమామహేశ్వరి<br>3) షేక్ సహేరాబాను<br>4) నందెపు జగదీష్<br>5) నెలిబండ్ల బాలస్వామి<br>6) ఆత్కూరి రవికుమార్<br>7) ఉమ్మడి వెంకటేశ్వరరావు<br>8) ఉమ్మడిశెట్టి బహదూర్<br>9) చోడిశెట్టి సుజాత<br>10) పల్లెం రవికుమార్ |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీ యం.డి.ఫాతుల్లా,<br>కో-ఆప్టెడ్ మెంబర్ |
| 2 | **సమగ్ర నగరాభివృద్ధి ప్రత్యేక కమిటి** | 1) పైడి తులసి<br>2) బట్టిపాటి సంధ్యారాణి<br>3) నాగోతి నాగమణి<br>4) కోసూరు శైలజ<br>5) ముప్పా వెంకటేశ్వరరావు<br>6) కొండపల్లి అనసూయ<br>7) గౌరిపర్తి వెంకట నరసింహారావు<br>8) కొణపర్తి వెంకటేశ్వరరావు<br>9) మద్దా శివశంకర్<br>10) యం.డి.కరీమున్నీసా<br>11) యేదుపాటి రామయ్య |
| 3 | **మంచినీటి సరఫరా, భూగర్భ మురుగునీటి పారుదల ప్రత్యేక కమిటి** | 1) కంచర్ల నాగ వెంకట శేషారాణి<br>2) దోమకొండ జ్యోతి<br>3) కొరికాని అనూరాధ<br>4) కొండపల్లి అనసూయ<br>5) పిన్నంరాజు త్రిమూర్తిరాజు<br>6) దేవినేని అపర్ణ<br>7) బొప్పన భవకుమార్<br>8) చందన సురేష్<br>9) గాదె ఆదిలక్ష్మి<br>10) షేక్ బీజాన్‌బీ |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీ సిద్దెం నాగేంద్రరెడ్డి,<br>కో-ఆప్టెడ్ మెంబర్ |

| వ.నెం | ప్రత్యేక కమిటి పేరు | సభ్యులు<br>సర్వశ్రీ |
|---|---|---|
| 4 | **విద్య, సాంస్కృతిక వ్యవహారాల ప్రత్యేక కమిటి** | 1) యం.డి.నజీర్‌హుస్సేన్<br>2) పిన్నమనేని శివరంజని<br>3) చెన్నుపాటి గాంధీ<br>4) షేక్ సహేరాబాను<br>5) పిరియా జగదాంబ<br>6) నెలిబండ్ల బాలస్వామి<br>7) ఎరుబోతు శ్రావణి<br>8) గుర్రం కనకదుర్గ<br>9) వీరమాచినేని లలిత<br>10) అవుతు శ్రీశైలజ |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీ కోలపల్లి గణేష్,<br>కో-ఆప్టెడ్ మెంబర్ |
| 5 | **పారిశుధ్య, ఆరోగ్య ప్రత్యేక కమిటి** | 1) కొత్త రమాదేవి<br>2) టిప్పరమల్లి జమలపూర్ణమ్మ<br>3) కాకు మల్లిఖార్జున యాదవ్<br>4) దోమకొండ జ్యోతి<br>5) దాసరి మల్లేశ్వరి<br>6) కంచర్ల నాగ వెంకట శేషారాణి<br>7) పిన్నంరాజు త్రిమూర్తిరాజు<br>8) గండూరి మహేష్<br>9) షేక్ ఆసిఫ్<br>10) పైడిమాల సుభాషిణి |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి,<br>కో-ఆప్టెడ్ మెంబర్ |
| 6 | **క్రీడలు, ట్రాఫిక్ ప్రత్యేక కమిటి** | 1) ఆత్కూరి రవికుమార్<br>2) గుండారపు హరిబాబు<br>3) జాస్తి సాంబశివరావు<br>4) బొప్పన భవకుమార్<br>5) చెన్నుపాటి గాంధీ<br>6) కోటిబోయిన దుర్గాభవాని<br>7) బుగతా ఉమామహేశ్వరి<br>8) షేక్ హబీబుల్లా<br>9) అల్లు వెంకట జయలక్ష్మి<br>10) బుల్లా విజయకుమార్ |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీ సిద్దెం నాగేంద్రరెడ్డి,<br>కో-ఆప్టెడ్ మెంబర్ |

| వ.నెం | ప్రత్యేక కమిటి పేరు | సభ్యులు<br>సర్వశ్రీ |
|---|---|---|
| 7 | **మురికివాడల అభివృద్ధి ప్రత్యేక కమిటి** | 1) మద్దా శివశంకర్<br>2) షేక్ హబీబుల్లా<br>3) యం.డి.నజీర్ హుస్సేన్<br>4) పిన్నమనేని శివరంజని<br>5) ఉమ్మడి వెంకటేశ్వరరావు<br>6) సుకాషి సరిత<br>7) ఉమ్మడిశెట్టి బహదూర్<br>8) అవుతు శ్రీ శైలజ<br>9) బుల్లా విజయకుమార్<br>10) బండి నాగేంద్ర పుణ్యశీల |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి,<br>కో-ఆప్టెడ్ మెంబర్. |
| 8 | **రోడ్లు, డ్రైయిన్లు, వంతెనలు, ఫ్లైఓవర్లు, భవనాల ప్రత్యేక కమిటి** | 1) సుకాశి సరిత<br>2) ఎరుబోతు శ్రావణి<br>3) ముప్పా వెంకటేశ్వరరావు<br>4) జాస్తి సాంబశివరావు<br>5) గొరిపర్తి వెంకట నరసింహారావు<br>6) పిరియా జగదాంబ<br>7) నందెపు జగదీష్<br>8) కావటి దామోదరరావు<br>9) పాల ఝాన్సీలక్ష్మి<br>10) యం.డి.ఖరీమున్నీసా |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీ కోలపల్లి గణేష్, కో-ఆప్టెడ్ మెంబర్. |
| 9 | **లైటింగు, పార్కుల ప్రత్యేక కమిటి** | 1) పైడిమాల సుభాషిణి<br>2) పల్లెం రవికుమార్<br>3) దేవినేని అపర్ణ<br>4) కొత్త రమాదేవి<br>5) పైడి తులసి<br>6) వెణుతురుమిల్లి హరనాథ స్వామి<br>7) కావటి దామోదరరావు<br>8) బండి నాగేంద్ర పుణ్యశీల<br>9) ఉత్తమ్‌చంద్ భండారి<br>10) గాదె ఆదిలక్ష్మి |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీమతి కొక్కిలిగడ్డ దేవమణి,<br>కో-ఆప్టెడ్ మెంబర్. |

| వ.నెం | ప్రత్యేక కమిటి పేరు | సభ్యులు<br>సర్వశ్రీ |
|---|---|---|
| **10** | **మహిళాభ్యుదయ ప్రత్యేక కమిటి** | 1) చోడిశెట్టి సుజాత<br>2) కోసూరు శైలజ<br>3) గుర్రం కనకదుర్గ<br>4) నాగోతి నాగమణి<br>5) కొరికాని అనూరాధ<br>6) బట్టిపాటి సంధ్యారాణి<br>7) దాసరి మల్లేశ్వరి<br>8) వీరమాచినేని లలిత<br>9)షేక్ బీజాన్‌బీ<br>10) టిప్పరమల్లి జమలపూర్ణమ్మ |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీమతి చెన్నుపాటి ఉషారాణి,<br>కో-ఆప్టెడ్ మెంబర్. |
| **11** | **ప్రజా ఫిర్యాదుల ప్రత్యేక కమిటి** | 1) కొణపర్తి వెంకటేశ్వరరావు<br>2) కోటిబోయిన దుర్గాభవాని<br>3) గుండారపు హరిబాబు<br>4) కాకు మల్లిఖార్జున యాదవ్<br>5) వెణుతురుమిల్లి హరనాథ స్వామి<br>6) అల్లు వెంకట జయలక్ష్మి<br>7) ఉత్తమ్‌చంద్ భండారి<br>8) పాల ఝాన్సీలక్ష్మి<br>9) చందన సురేష్<br>10) గండూరి మహేష్<br>11)షేక్ ఆసిఫ్ |
| | ప్రత్యేక ఆహ్వానితులు: | శ్రీ యం.డి. ఫాతుల్లా,<br>కో-ఆప్టెడ్ మెంబర్. |

సం./- పి.అరుణ్ బాబు,
సెక్రటరీ ఇన్‌ఛార్జి మరియు
అదనపు కమీషనర్ (జనరల్)
విజయవాడ నగరపాలక సంస్థ.

సం./- కోనేరు శ్రీధర్,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

// నకలు //

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.